www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 1 | సంచిక: 271 | గురువారం, 26 ఫిబ్రవరి, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 1 | ISSUE : 271 | THURSDAY, FEBRUARY 26, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |

## రైతునేస్తం వెంకటేశ్వరరావు, రైతు జయపాల్‌రెడ్డికి లఫెలో ఫార్మర్ అవార్డు

2లో..



కోర్టు డిక్రీ ఉందని తెలిసీ..

# ఫెన్సింగ్ ఏర్పాటా?

- తొలగించకుంటే రోజుకు రూ.లక్ష జరిమానా
- వ్యవహార శైలి దురుసుతనం, ఏకపక్షం
- హైడ్రాపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు
- పరిహారం కింద తొలుత రూ.లక్ష చెల్లించాలని ఆదేశం
- క్షేత్రస్థాయి పరిస్థితిపై అడ్వకేట్ కమిషనర్‌తో విచారణ
- బాబానగర్ ప్లాట్లపై వివాదం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 25:

సివిల్ వివాదంలో ఉన్న ప్లాట్లకు సంబంధించిన యజమానులు ఎవరో నిర్ధారిస్తూ కోర్టు తుది డిక్రీ ఇచ్చిన తర్వాత కూడా ఆ స్థలం తమదని పేర్కొంటూ జీహెచ్ఎంసీ, హైడ్రా ఫెన్సింగ్ వేయడంపై హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. దానిని తక్షణం తొలగించకుంటే రోజుకు రూ.లక్ష వంతున జరిమానా చెల్లించాల్సి ఉంటుందని హెచ్చరించింది. కాప్రా మున్సిపాల్టీ పరిధిలోని మిగతా 2లో..



## తెలంగాణ ప్రగతికి సహకరించండి

### అడోబ్ సీఈవో శంతను నారాయణ్‌తో సీఎం రేవంత్

- గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్, గ్రీన్ ఎనర్జీ, ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, స్కిల్లింగ్, రీస్కిల్లింగ్‌పై చర్చ
- తెలంగాణను మాన్యుఫ్యాక్చరింగ్ పవర్‌గా తీర్చిదిద్దాలనేదే లక్ష్యమని వెల్లడి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) -ఫిబ్రవరి 25:

తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు మరింత సహకారం అందించాలని అడోబ్ సంస్థ సీఈవో శంతను నారాయణ్‌ను సీఎం రేవంత్ రెడ్డి కోరారు. శంతను నారాయణ్ ముఖ్యమంత్రిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్, గ్రీన్ ఎనర్జీ, ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, స్కిల్లింగ్, రీస్కిల్లింగ్‌కు సంబంధించిన అంశాలపై సీఎం రేవంత్‌తో ఆయన చర్చించారు. గ్లోబల్ ట్రెండ్స్, అవకాశాలపై ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై మాట్లాడారు. ఇందుకు స్పందించిన సీఎం రేవంత్.. తెలంగాణను మాన్యుఫ్యాక్చరింగ్ పవర్‌గా తీర్చిదిద్దాలనేది తమ లక్ష్యమని తెలిపారు. ఇందుకోసం కొన్ని ముఖ్యమైన సంస్థలను ఆకర్షించేలా ప్రణాళికలు రూపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

మిగతా 2లో..





## తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు

- ప్రజలకు గౌరవప్రదమైన సేవలే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 25:

రాష్ట్రంలో ప్రజలకు మరింత సౌకర్యవంతమైన, పారదర్శకమైన పరిపాలన అందించాలనే లక్ష్యంతో తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ నేపథ్యంలో బుధవారం నాడు మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివా లయంలో రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. మంత్రి మాట్లాడుతూ.. భుత్వ కార్యాలయాలు అద్దె భవనాల్లో కొనసాగడం సరైంది కాదు. ప్రజలకు సేవలందించే కేంద్రాలు గౌరవప్రదంగా ఉండా లన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మార్గదర్శకత్వంలో, రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మించేందుకు కీలక నిర్ణయాలు తీసుకున్నామని అన్నారు. మొ దటి దశలో భాగంగా ప్రస్తుతం అద్దె



భవనాల్లో నడుస్తున్న 60 తహసీల్దార్ కార్యాలయాలు, 5 ఆర్డీవో కార్యాలయాలకు సకల వసతులతో శాశ్వత భవనాల నిర్మించాలని, రెండో దశలో శిథిలావస్థలో ఉన్న 170 కార్యాలయాల పునర్ని ర్మాణం చేయాలని నిర్ణయించడం జరిగింది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కార్యాలయాలు ఒకే మోడల్లో, ప్రజలకు సులువుగా అందుబాటులో ఉండేలా డిజైన్ చేయాలని చర్చించామని అన్నారు. స్టాంప్స్ & రిజిస్ట్రేషన్ శాఖలో అత్యాధునిక వసతులతో సమీకృత భవనాల నిర్మాణానికి మిగతా 2లో..

## 28నుంచి హెచ్‌పివి టీకా

- 14 ఏళ్లు నిండిన 15 ఏళ్లలోపు బాలికలకు టీకా
- ఆ వయసున్న బాలికలు 3.3 లక్షల మంది
- అందులో 1.45 లక్షల మందికి తొలిదశలో టీకా
- ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో కార్యక్రమం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 25:




దేశవ్యాప్తంగా 14 ఏళ బాలికలకు హ్యూమన్ పాపిల్లోమా వైరస్ (హెచ్‌పీవీ) టీకా వేసే కార్యక్రమం ఈనెల 28న ప్రారంభం కానుంది. జాతీయ స్థాయిలో ప్రధాని మోదీ, రాష్ట్రంలో వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. 14 ఏళ్ల వయసు నిండి, 15వ ఏట అడుగుపెట్టని బాలికలకు ఈ టీకా వేస్తారు. తెలంగాణలో ఈ వయసు బాలికలు 3.30లక్షల మంది ఉన్నారు. తొలిదశలో ఇందులో 1.45లక్షల మందికి టీకా వేయనున్నట్టు వైద్యారోగ్య శాఖ వర్గాలు తెలిపాయి.

### మార్చి నుంచి మే వరకు ప్రత్యేక డ్రైవ్

మహిళల్లో గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్‌కు అడ్డుకట్ట వేసేందుకు కేంద్రం దేశవ్యాప్తంగా ఈ టీకాల కార్యక్రమాన్ని చేపట్టింది. వ్యాక్సిన్ తీసుకోవడం వల్ల బాలికలకు సంబంధిత వైరస్‌ల నుంచి దీర్ఘకాలిక రక్షణ ఉంటుంది. నిజానికి మన దేశ మహిళల్లో ఎక్కువగా వస్తున్న క్యాన్సర్లలో సర్వైకల్ క్యాన్సర్ రెండోది. తెలంగాణలో ప్రతీ లక్ష మంది మహిళల్లో 12.1 మంది దీని బారినపడుతున్నట్టు గణాంకాలు చెబుతున్నాయి. హెచ్‌పీవీ టీకా కార్యక్రమం కోసం మార్చి మొదటి నుంచి మే వరకు ప్రత్యేక డ్రైవ్ చేపట్టనున్నారు. మెడికల్ ఆఫీసర్ పర్యవేక్షణలో టీకాలు ఇస్తారు. దీనిపై వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ విభాగం ఇప్పటికే సిబ్బందికి అవగాహన, శిక్షణ కార్యక్రమాలను నిర్వహించింది. వ్యాక్సినేషన్‌లో భాగంగా సింగిల్ షాట్ గార్డాసిల్ హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను బాలికల చేతికి వేయనున్నారు. ఇక హెచ్‌పీవీ టీకాలపై ముందుగా బాలికల మిగతా 2లో..

## కాళేశ్వరం వెనక ఎంతో శ్రమ

- అంతర్రాష్ట్ర వివాదాలు లేకుండా కట్టాం
- ఘోష్ కమిషన్ నివేదికను కొట్టివేయండి
- హైకోర్టుకు హరీశ్ వినతి
- నేడు కేసీఆర్ తరపు వాదనలు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 25:

తెలంగాణ కలల ప్రాజెక్టు కాళేశ్వరం రూపుదిద్దుకోవడం వెనుక కఠినమైన శ్రమ, అంతర్రాష్ట్ర వివాదాలు లేకుండా చూసుకోవాలన్న మంచి ఉద్దేశం ఉన్నాయని నీటిపారుదలశాఖ మాజీ మంత్రి హరీశ్‌రావు హైకోర్టుకు విన్నవించారు. మహారాష్ట్రతో వివాదాలు, న్యాయపరమైన చిక్కులు లేకుండా ఉండేలా ఈ ప్రాజెక్టు డిజైనింగ్ జరిగిందని తెలిపారు. అందువల్ల ప్రాజెక్టులో అక్రమాలు జరిగాయని పేర్కొంటూ జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ఇచ్చిన నివేదికను కొట్టేయాలని కోరారు. ఘోష్ రిపోర్ట్‌ను కొట్టివేయాలని కోరుతూ మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు, ఐఏఎస్ అధికారులు ఎస్కే జోషి, స్మితా సబర్వాల్ హైకోర్టులో వేర్వేరుగా దాఖలు చేసిన పిటిషన్లపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేశ్‌కుమార్ సింగ్, జస్టిస్ మొహియుద్దీన్ ధర్మాసనం బుధవారం విచారణ చేపట్టింది. హరీశ్ తరపున సీనియర్ న్యాయవాది ఆర్యమ సుందరం వాదనలు ప్రారంభించారు. 2005లో అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణహిత- చేవెళ్ల ప్రాజెక్టు ను ప్రతిపాదించిందని, అది ఆచరణ సాధ్యం కాదనే ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత కాళేశ్వరం ప్రా జెక్టుకు రూపకల్పన చేసినట్లు తెలిపారు. ఎంతో శ్రమకు ఓర్చి పూర్తిస్థాయి చర్చల తర్వాత సెంట్రల్ వాటర్ కమిషన్ సూచనలతో మహారాష్ట్ర ప్రభుత్వంతో ఒప్పందం చేసుకున్నారని తెలిపారు. ఆ తర్వాత అనతి కాలంలోనే కాళేశ్వరం ప్రాజెక్టును చేపట్టారని చెప్పారు. గోదా వరి నది వెంట మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించారని వివరించారు. జస్టిస్ ఘోష్ కమిషన్ హరీశ్‌ను సాక్షిగా మాత్రమే పిలిచిందని, సాక్షిగా పిలిచి అవినీతి ఆరోపణలు చే యడం సమంజసం కాదని పేర్కొన్నా రు. ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి ఇంజినీ రింగ్ లోపాలు లేవని కేవలం రాజకీయ దురు ద్దేశంతో కమిషన్ వేశారని ఆరోపించారు.




అనంతరం కేసీఆర్ తరపున మరో సీనియర్ న్యాయవాది దామ శేషాద్రి నాయుడు వాదనలు మొదలు పెట్టారు. కోర్టు సమయం ముగిసిపోవడంతో విచారణ శుక్రవారానికి వాయిదా పడింది.


## తొలిరోజు పరీక్ష ప్రశాంతం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 25:

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం ప్రారంభమయ్యాయి. తొలిరోజు ప్రథమ సంవత్సరం ద్వితీయ భాష పరీక్షకు 5,14,598 మంది హాజరు కావాల్సి ఉండగా.. 4,98,695 (96.90%) మంది హాజరయ్యారు. 15,903 మంది హాజరు కాలేదు. తొలిరోజు పరీక్షలో రాష్ట్రవ్యాప్తంగా మిగతా 2లో..

- ఇంటర్ పరీక్షలకు తొలిరోజు 96.90శాతం హాజరు
- తొలిరోజు పరీక్ష రాయని విద్యార్థులు 15,903 మంది: ఇంటర్‌బోర్డు






2లో..

## సైబర్ నేరగాళ్లపై ఆపరేషన్ క్రాక్ డౌన్

- 16 జిల్లాల్లో ఏకకాలంలో దాడులు

## యూట్యూబర్ కోమలి సూసైడ్



2లో..



2లో..

## హంతకులకు ఉరి శిక్ష వేయాలి

- కుమ్మెర జాతర బాధిత కుటుంబాన్ని పరామర్శించిన కేటీఆర్
- 'కుమ్మెర' ఘటనపై నిరసనల వెల్లువ
- చిన్నారి హత్య, రజక దంపతులపై దాడి అమానవీయం
- దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్
- ఉమ్మడి జిల్లాలో రజక సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకోలు, ర్యాలీలు



## బాసర ట్రిపుల్ ఐటీలో మరో విషాదం

అదిలాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 25:

నిత్యం వివాదాలకు కేంద్రంగా నిలిచే నిర్మల్ జిల్లా బాసర ట్రిపుల్ ఐటీలో మరో విషాదం చోటుచేసుకుంది. ఇంజినీరింగ్ రెండో సంవత్సరం చదువుతున్న ఆర్. వసంత అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకుంది. గర్ల్స్ హాస్టల్‌లో విద్యార్థిని వసంత బలవన్మరణానికి పాల్పడినట్టు అధికారులు

మిగతా 2లో..

సంపుటి: 1 సంచిక: 271 వార్త వేదిక సూర్య
హైదరాబాద్ గురువారం, 26 ఫిబ్రవరి, 2026

# తెలంగాణ ప్రగతికి సహకరించండి

(మొదటి పేజీ తరువాయి)

గ్లోబల్ మాన్యుఫ్యాక్చరింగ్, గ్రీన్ ఎనర్జీ, ఉద్యోగాలపై ఏఐ ప్రభావం, యువతకు స్కిల్లింగ్, రీస్కిల్లింగ్ వంటి అంశాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడోబ్ సీఈఓ, తెలంగాణ రైజింగ్-2047 విజన్ బోర్డు సభ్యులు శంతను నారాయణ్ తో చర్చించారు. హైదరాబాద్‌లో శంతను నారాయణ్ ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయా రంగాల్లో ప్రపంచవ్యాప్తంగా మారుతున్న పరిస్థితులు, అవకాశాలపై ప్రభుత్వ పరంగా చేపట్టాల్సిన చర్యల గురించి ముఖ్యమంత్రితో చర్చించారు. మాన్యుఫాక్చరింగ్ రంగంలో తెలంగాణను శక్తివంతంగా తీర్చిదిద్దేందుకు, ప్రముఖ సంస్థలను ఆకర్షించడానికి సరైన ప్రణాళికలను రూపొందించాల్సిన అవసరం ఉందని సమావేశంలో ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. ఏఐలో వస్తున్న విప్లవాత్మక మార్పులు ఆర్థిక వ్యవస్థపై చూపించే ప్రభావం, రాబోయే రోజుల్లో ఏఐను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి తీసుకోవలసిన చర్యలపై శంతను నారాయణ్ తో ముఖ్యమంత్రి చర్చించారు. సాంకేతిక రంగంతో పాటు తెలంగాణను అభివృద్ధి పథంలో ముందుకు నడిపించేందుకు మరింత సహకరించాలని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కోరారు.

## బాసర ట్రిపుల్ ఐటీలో మరో విషాదం

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. మృతురాలు వసంత స్వస్థలం వనపర్తి జిల్లాగా గుర్తించారు.ఈ ఘటన గురించి తెలుసుకున్న ట్రిపుల్ ఐటీ సిబ్బంది వనపర్తిలోని విద్యార్థిని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. అనంతరం మృతదేహాన్ని బైంసా ఏరియా ఆసుపత్రికి తరలించారు. వసంత ఆత్మహత్యకు కచ్చితమైన కారణాలు ఇంకా తెలియరాలేదు. ఆమె వ్యక్తిగత కారణాలతో ఈ తీవ్ర నిర్ణయం తీసుకుందా? లేక ఇతర ఒత్తిళ్లు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో పోలీసులు విచారణ చేపట్టారు. బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల ఆత్మహత్యలు తరచూ జరగడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది.వసంత ఆత్మహత్యకు ప్రేమ విఫలం కావడం కారణమని వైరల్ అవుతోంది. ఆమె గణేష్ అనే యువకుడ్ని ప్రేమిస్తోందని, ఆ యువకుడు తన స్వగ్రామంలో ఆత్మహత్య చేసుకున్నాడని సమాచారం. అంతకుముందు తన ఫోన్, వాట్సాప్ లో వసంత నెంబర్ బ్లాక్ చేసినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో వసంత సూసైడ్ నోట్ రాసి ఆత్మహత్య చేసుకుందని ట్రిపుల్ ఐటీ విద్యార్థులు చెబుతున్నారు. అయితే పోలీసుల దర్యాప్తులో అసలు విషయాలు బయటకు రానున్నాయి.

## రైతునేస్తం వెంకటేశ్వరరావు, రైతు జయపాల్‌రెడ్డికి ఫెలో ఫార్మర్ అవార్డు

న్యూఢిల్లీ/హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 25:

రైతునేస్తం సంస్థ నిర్వాహకులు యడపల్లి వెంకటేశ్వరరావు, మహబూబాబాద్ జిల్లాకు చెందిన రైతు ఎస్.జయపాల్‌రెడ్డికి భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐఏఆర్ఐ) 2026 సంవత్సరానికి గాను ఫెలో ఫార్మర్ పురస్కారాన్ని అందించింది. ఢిల్లీలో ప్రారంభమైన పూసా కృషి విజ్ఞాన మేళా 2026లో కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ వారిద్దరికి ఈ అవార్డులను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రైతులు సేంద్రియ వ్యవసాయం చేయాలని పిలుపునిచ్చారు. రసాయన రహిత సేద్యం కోసం రైతునేస్తం ఫౌండేషన్ పదేళ్లుగా నిర్వహిస్తున్న కార్యక్రమాలను ప్రశంసించారు. మహబూబాబాద్ జిల్లా తాళ్లపూసపల్లి గ్రామానికి చెందిన జయపాల్‌రెడ్డి వ్యవసాయం, దాని అనుబంధ కార్యకలాపాలలో చేసిన కృషికి గానూ ఈ అవార్డుకు ఎంపికయ్యారు.

# ఫోటో కొట్టండి.. గిఫ్ట్ పట్టండి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 25:

హైదరాబాద్‌లో ఎవరైనా తాగునీటిని వృథా చేస్తున్నారా. అయితే అది మీ కంట పడిందా.. మీకు ఒక గుడ్‌న్యూస్. ఎందుకంటే తాగు నీరు వేస్ట్ చేసే వారి పట్ల జీహెచ్ఎంసీ అధికారులు కొరఢా ఝుళిపించనున్నారు. నీటిని వృథా చేసే వారికి సంబంధించిన ఫోటోలను క్లిక్ మనిపించి.. ఆ ఫోటోలను యాప్‌లో అప్‌లోడ్ చేస్తే.. వారికి రూ.200 బహుమతి ఇవ్వనున్నారు. వచ్చేది వేసవి కావడంతో నీటి కొరత లేకుండా ఉండేందుకు అధికారులు ముందు జాగ్రత్తలు చేపడుతున్నారు.ఎండాకాలం వచ్చిందంటే చాలు హైదరాబాద్ మహా నగరంలో తాగు నీటి కొరత ఏర్పడుతుంది. ఇళ్లల్లో ఉండే బోర్లు ఎండిపోయి.. తాగడానికి, కడుక్కోడానికి కూడా నీరు లేక నగరవాసులు అవస్థలు పడుతున్న సంఘటనలు గత కొన్నేళ్లుగా చూస్తూనే ఉన్నాం. ఇక వేసవిలో వాటర్ ట్యాంకరకు భారీ డిమాండ్ ఏర్పడుతుంది. దీంతో భారీగా డబ్బులు ఖర్చు పెట్టినా వాటర్ ట్యాంకర్ దొరుకుతుందనే నమ్మకం కూడా ఉండదు. ఈ నేపథ్యంలోనే ప్రస్తుతం వేసవి కాలం ప్రవేశించడంతో హైదరాబాద్ నగరంలో నీటి కటకట రాకుండా ఉండేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగానే ఎవరైనా తాగునీటిని వేస్ట్ చేస్తుంటే.. ఒక్క ఫోటో తీసి పంపిస్తే.. అలా ఫోటో పంపించిన వారికి రూ.200 గిఫ్ట్‌గా అందించనున్నట్లు అధికారులు వెల్లడించారు.ఇందుకోసం పానీ యాప్‌ను వచ్చే నెల తొలి వారంలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు హైదరాబాద్ వాటర్ బోర్డు అధికారులు స్పష్టం చేశారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించి.. ఆ ఫోటోలో ఉన్న లొకేషన్‌ను గుర్తించి.. వెంటనే వారిపై జరిమానాలు విధిస్తామని వెల్లడించారు. ఒకవేళ వారు ఫైన్ చెల్లించకపోతే.. వారు వాటర్ ట్యాంకర్ బుక్ చేస్తే అందకుండా బ్లాక్ లిస్ట్‌లో పెడతామని అధికారులు తీవ్ర హెచ్చరికలు చేస్తున్నారు.ఇండిపెండెంట్ ఇళ్లు, అపార్ట్‌మెంట్, కాలనీలు.. ఇలా ఎక్కడైనా నగర పరిధిలో ఎవరైనా తాగునీటిని వృథా చేస్తూ.. వాహనాలు కడుగుతుంటే.. మొబైల్‌తో ఒక్క ఫోటో తీసి.. తమకు పంపించాలని హైదరాబాద్ వాటర్ బోర్డు అధికారులు నగరవాసులకు పిలుపునిచ్చారు. దీనికి సంబంధించిన పానీ యాప్‌ను.. మార్చి మొదటి వారంలో అందుబాటులోకి తీసుకురానున్నట్లు తెలిపారు. ఆ ఫోటోను పానీ యాప్‌లో అప్‌లోడ్ చేసిన వారికి.. రూ.200 బహుమతిగా ఇస్తామని అధికారులు ప్రకటించారు. నీటిని వృథా చేసిన వారికి.. రూ.1000 నుంచి రూ.5000 వరకూ ఫైన్ విధిస్తామని వాటర్ బోర్డు అధికారులు హెచ్చరిస్తున్నారు.హైదరాబాద్ నగరంలోకి వందల కిలోమీటర్ల దూరం నుంచి.. జలాలను అధికారులు తీసుకువస్తున్నారు. అయితే ప్రతీ ఎండాకాలంలో ఒకవైపు నీరు లేక జనం అల్లాడిపోతుంటే.. మరికొందరు నగరవాసులు మాత్రం.. వాటిని భారీ ఎత్తున వృథా చేస్తున్నారు. ప్రభుత్వం ఒక కిలోలీటర్ నీటికి రూ.45 వరకు ఖర్చు చేస్తోంది. వాటిని ఇంటింటికీ నల్లా కనెక్షనకు నెలకు 20 కిలోలీటర్ల నీళ్లను ఫ్రీగా అందిస్తోంది. ఇక మరిన్ని అవసరాలకు రూ.10 చొప్పున ఛార్జీలు వసూలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలోనే నీటిని వృథా చేయవద్దని అధికారులు.. నగరవాసులకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఒకవైపు హైదరాబాద్ నగరవాసులకు నీటి సరఫరా చేయడం ఆర్థికంగా ప్రభుత్వానికి భారం అయినప్పటికీ.. ప్రజల అవసరాలు తీర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తుంటే.. చాలా మంది మాత్రం ఇళ్లను, వాహనాలను కడుగుతూ తాగేనీటిని చాలా వృథా చేస్తుండడంపై వాటర్ బోర్డు అధికారులు తీవ్రంగా మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే నీటి వృథాను అరికట్టేందుకు అధికారులతో తనిఖీలు చేపట్టడంతోపాటు.. నగరవాసులను కూడా ఇందులో భాగస్వామ్యం చేయాలని నిర్ణయించి.. ఈ నిర్ణయం తీసుకున్నారు.

# కోర్టు డిక్రీ ఉందని తెలిసీ ఫెన్సింగ్ ఏర్పాటా?

(మొదటి పేజీ తరువాయి)

ఉప్పల్ మండలం మల్లాపూర్ గ్రామం, బాబానగర్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీలోని సర్వే నెంబర్ 100లో ఉన్న ప్లాట్ నెంబర్ 184, ప్లాట్ నెంబర్ 185లకు సంబంధించి టైటిల్ వివాదంపై సివిల్ కోర్టు తుది తీర్పు ఇచ్చింది. అయినప్పటికీ ఆ స్థలం జీహెచ్ఎంసీకి చెందినదని పేర్కొంటూ హైడ్రా ఫెన్సింగ్ వేసి బోర్డు పెట్టడంపై జొన్నలగడ్డ పద్మిని తదితరులు హైకోర్టులో వేర్వేరు పిటిషన్‌లు దాఖలు చేశారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ ఎన్వీ శ్రవణ్‌కుమార్ ధర్మాసనం.. అడ్వకేట్ కమిషనర్‌ను నియమించి క్షేత్రస్థాయి నివేదిక తెప్పించుకుంది. కోర్టు తుది తీర్పు ఇచ్చిందని తెలిసినప్పటికీ ఫెన్సింగ్ వేసి బోర్డు పెట్టడంపై హైడ్రాపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ విషయంలో హైడ్రా ఏకపక్షంగా, దురుసుగా ప్రవర్తించిదని పేర్కొంటూ నష్ట పరిహారం కింద రూ. లక్ష పిటిషనర్లకు చెల్లించాలని ఆదేశించింది. 'ఫెన్సింగ్ వేయడం, బోర్డు పెట్టడంగానీ చేయాలంటే కచ్చితంగా సివిల్ కోర్టు లేదా హైకోర్టు ఆదేశాలు ఉండాలి. ప్రస్తుత అంశంపై హైకోర్టు ఎదుట రిట్ పిటిషన్‌లు దాఖలై విచారణలో ఉండగా హైడ్రా దూకుడుగా వ్యవహరించి ఫెన్సింగ్ వేసింది. చట్టం నిర్దేశించిన ప్రొసీజర్‌ను అనుసరించకుండా ఇప్పుడు తన చర్యను సమర్థించుకునే ప్రయత్నం చేస్తోంది' అని వ్యాఖ్యానించింది. తక్షణం ఫెన్సింగ్, బోర్డులను తొలగించకపోతే..వాటిని తొలగించేంతవరకు రోజుకు రూ. లక్ష చొప్పున పిటిషనర్లకు చెల్లించాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను మార్చి 18కి వాయిదా వేసింది.

### కోర్టుకు మరోసారి బెదిరింపులు

తెలంగాణలో మరోసారి కోర్టులకు బాంబు బెదిరింపులు రావడం కలకలం రేపుతోంది. తాజాగా తెలంగాణ హైకోర్టుతో పాటు నాంపల్లి సీబీఐ కోర్టును పేల్చివేస్తామని బాంబు బెదిరింపులు వచ్చాయి. హైదరాబాద్‌లోని నాంపల్లి సీబీఐ కోర్టుకు, హైకోర్టుకు వరుసగా బాంబు బెదిరింపు ఈ-మెయిల్స్ వస్తున్నాయి. బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ లతో పోలీసులు రంగంలోకి దిగి కోర్టు ప్రాంగణాల్లో క్షుణ్ణంగా తనిఖీలు చేపట్టారు. ఇటీవల ఫిబ్రవరి 18, 2026 (బుధవారం) నాడు మొదటగా గుర్తుతెలియని వ్యక్తి నుంచి బాంబు బెదిరింపు మెయిల్ రాగా, మళ్ళీ ఫిబ్రవరి 20 (శుక్రవారం) నాడు రెండోసారి అదే తరహా బెదిరింపు రావడంతో లాయర్లు, సిబ్బంది, తీవ్ర భయాందోళనకు గురయ్యారు. కోర్టు ప్రాంగణంలో ఆర్‌డీఎక్స్ (RDX) అమర్చినట్లు, అవి మధ్యాహ్నం సమయంలో పేలుతాయని ఇటీవల టైం కూడా ఆ మెయిల్స్‌లో మెన్షన్ చేశారు. బాంబు బెదిరింపు మెయిల్ సమాచారం అందుకున్న వెంటనే అబిడ్స్, నాంపల్లి పోలీసులు అప్రమత్తమై, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్‌లతో కోర్టు అంతటా ముమ్మర తనిఖీలు చేపట్టారు. అయితే ఎక్కడా ఎటువంటి పేలుడు పదార్థాలు లభించకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఫేక్ బెదిరింపులు అని పోలీసులు పేర్కొన్నారు.ఇటీవల కేవలం నాంపల్లి కోర్టుకే కాకుండా, కరీంనగర్ జిల్లా కోర్టుకు, నగరంలోని పలు ఆస్పత్రులకు సైతం బాంబు బెదిరింపులు రావడం తెలిసిందే. ఈ వరుస ఘటనల నేపథ్యంలో పోలీసులు కోర్టుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేశారు. ఈ మెయిల్స్ ఎక్కడి నుండి వచ్చాయి? వీటి వెనుక ఉన్నది ఎవరు.. తమకు అన్యాయం జరిగిందని ఇలా బెదిరింపులకు పాల్పడుతున్నారా.. లేక ఏదైనా కుట్ర కోణం ఉందా అని సైబర్ క్రైమ్ పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పదేపదే ఇలాంటి బెదిరింపులు ఎందుకు వస్తున్నాయో అర్థంకాక కోర్టు సిబ్బందితో పాటు, కేసు విచారణకు హాజరయ్యే వారు సైతం ఆందోళనకు గురవుతున్నారు.

## తహసీల్దార్, ఆర్డీవో కార్యాలయాలకు శాశ్వత భవనాలు

(మొదటి పేజీ తరువాయి)

శ్రీకారం చుట్టాం, గచ్చిబౌలి, మేడ్చల్, పఠాన్ చెరువులలో ఇప్పటికే అత్యాధునిక సమీకృత భవనాల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. గచ్చిబౌలిలో నిర్మాణ పనులు తుది దశలో ఉన్నాయి, మరికొద్ది నెలల్లో ప్రారంభానికి సిద్ధమవుతుంది. గత ప్రభుత్వం ఎటువంటి ప్రణాళిక లేకుండా మండలాలు విభజించి, ప్రజలను ఇబ్బందులకు గురిచేసింది. ప్రజాప్రభుత్వం అధికారంలోకి రాగానే కొత్త మండలాలకు అవసరమైన సిబ్బందిని కేటాయించి రెవెన్యూ సేవలను బలోపేతం చేశాం. తక్కువ ఖర్చుతో ప్రజలకు అత్యుత్తమ సేవలు అందేలా వ్యవస్థను ఆధునీకరించడం జరుగుతుంది. రాష్ట్ర రెవెన్యూ వ్యవస్థను బలోపేతం చేసి, ప్రతి సామాన్యుడికి గౌరవప్రదమైన పాలన, వేగవంతమైన సేవలు అందించేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి అన్నారు.

## 28నుంచి హెచ్‌పీవీ టీకా

(మొదటి పేజీ తరువాయి)

తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తామని, వారి అనుమతి మేరకే బాలికలకు వ్యాక్సిన్ వేస్తామని వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారి ఒకరు వెల్లడించారు. టీకా కార్యక్రమంపై ఒకటి రెండు రోజుల్లో కేంద్ర వైద్యారోగ్య శాఖ నుంచి ప్రత్యేక మార్గదర్శకాలు వస్తాయని తెలిపారు. ఆ మార్గదర్శకాల మేరకు వ్యాక్సినేషన్ నిర్వహిస్తామన్నారు. టీకా తీసుకున్న తర్వాత కొందరిలో ఎదురయ్యే దుష్ప్రభావాలను వెంటనే గమనించి, తగిన చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే టీకాలు ఇవ్వనున్నామని.. ఇంటి వద్దకు కూడా ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తామని వెల్లడించారు.

# హంతకులకు ఉరి శిక్ష వేయాలి

నాగర్కర్నూల్/మహబూబ్‌నగర్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 25:




కుమ్మెర మల్లన్న జాతరలో కాంగ్రెస్ గూండాల దాడిలో మృతి చెందిన రెండు నెలల పసిపాప కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం పరామర్శించారు. బాధితుల కుటుంబానికి అండగా ఉంటామని, వారికి పది లక్షలతో ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చి తక్షణ సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఆ కుటుంబానికి న్యాయం చేయాలని ఆందోళన చేస్తున్న అన్ని వర్గాల నాయకులను, కార్యకర్తలను కలిసి కుటుంబానికి సంఘీభావం తెలిపారు. కేటీఆర్ మాట్లాడుతూ తెలంగాణ సమాజం మొత్తం బాధతో, ఆవేదనతో తల దించుకునే దుర్మార్గమైన సంఘటన కుమ్మెరలో జరిగింది. పసిపాప హంతకులకు అండగా నిలబడ్డ ప్రతి ఒక్కడు ముమ్మాటికి దోషినే. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అయినా, స్థానిక ఎమ్మెల్యే, స్థానిక ఎంపీ ఎవరైనా ఆ పసిపాప ప్రాణాలు తీసిన హంతకులకు అండగా నిలబడటం ముమ్మాటికి తప్పే నని అన్నారు. హంతకుడు ఎవరైనా, ఏ పార్టీకి చెందిన వారైనా వారిని జైల్లో పెట్టాలి. దాడి చేసిన 8 మంది పైన ముమ్మాటికి హత్యానేరం కింద కేసులు నమోదు చేసి, అరెస్ట్ చేయాలని కేటీఆర్ డిమాండ్ చేసారు. దిత కుటుంబానికి కోటి రూపాయల నష్ట పరిహారం అందించాలి. పసిపాపను హత్య చేసిన హంతకులను శిక్షించి జైలో వేయాలి, అవసరమైతే ఉరిశిక్ష వేయాలి కానీ బయటకి వదలవద్దని కేటీఆర్ డిమాండ్ చేసారు. .

### కుమ్మెర బాధితులకు సంఘీభావంగా దీక్షలో కూర్చున్న కేటీఆర్

నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో జరిగిన దాడిలో మరణించిన రెండు నెలల పసిపాప కుటుంబాన్ని పరామర్శించేందుకు బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లాలో పర్యటించారు.మల్లన్న జాతరలో కాంగ్రెస్ నాయకులు కుల వివక్ష చూపుతూ చాకలి చంద్రకళ కుటుంబంపై అమానుషంగా దాడికి దిగడంతో ,రెండు నెలల పాప తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందింది.ఈ ఘటన రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం సృష్టించింది. బాధితులకు న్యాయం చేయాల్సిన పోలీసులే దాడికి గురైన బాధిత కుటుంబంపైనే కేసు నమోదు చేయడంతో వారంతా భయపడి గ్రామం వదిలి నాగర్‌కర్నూల్‌లో తలదాచుకుంటున్నారు. ఈ ఘటనలో బాధితులకు న్యాయం జరగకపోగా వేధింపులు ఎక్కువయ్యాయి. కాంగ్రెస్ గూండాల దాడిలో గాయపడి పసిపాపను కోల్పోయిన కుటుంబాన్ని పరామర్శించి వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌తోపాటు ఉమ్మడి జిల్లాకు చెందిన మాజీ మంత్రులు ,శ్రీనివాస్ గౌడ్, లక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లు మర్రి జనార్ధన్ రెడ్డి, అలా వెంకటేశ్వర్ రెడ్డి, బీరం హర్షవర్ధన్ రెడ్డి, ఎమ్మెల్సీ గోరటి వెంకన్న, పార్టీ నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కుమ్మెర బాధితులకు సంఘీభావంగా దీక్షలో కూర్చుని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంతకుముందు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవు వేసి నివాళి అర్పించారు.

### 'కుమ్మెర' ఘటనపై నిరసనల వెల్లువ

గర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న జాతరలో పసికందు హత్య, రజక దంపతులపై దాడి ఘటనను నిరసిస్తూ బుధవారం ఉమ్మడి జిల్లాలో నిరసనలు వెల్లువెత్తాయి. నందిపేట మండల కేంద్రంలో డొంకేశ్వర్, నందిపేట్ మండలాల రజక ఐక్య కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రాస్తారోకో నిర్వహించారు. కామారెడ్డి కలెక్టరేట్ వద్ద జిల్లా రజకుల సంఘం ఆధ్వర్యంలో ప్ల కార్డులు పట్టుకొని నిరసన తెలిపారు. కుమ్మెర మల్లన్నస్వామి జాతరలో అకారణంగా చాకలి చంద్రకళ అనే మహిళ కుటుంబంపై దాడి చేసి చిన్నారి మరణానికి కారకులైన వారిని అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. నవీపేట మండలం మహంతం గ్రామంలో కుమ్మెర ఘటనను నిరసిస్తూ విద్యార్థులు కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. ఎల్లారెడ్డి పట్టణంలో రజకసంఘం అధ్వర్యంలో దోభీ గల్లీ నుంచి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మల్లన్న జాతరలో రజక కుటుంబంపై రెడ్డి సామాజిక వర్గం దాడిచేయగా, రెండునెలల పసిపాప మృతి చెందిందని తెలిపారు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. నిందితులపై ప్రభుత్వం చర్యలు తీసుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## సైబర్ నేరగాళ్లపై ఆపరేషన్ క్రాక్ డౌన్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 25:

సైబర్ నేరాలకు పాల్పడటమే కాకుండా ఆ నేరగాళ్ల ఆర్థిక లావాదేవీలకు అవ సరమైన మ్యూల్ బ్యాంకు ఖాతాలను అందించే ముఠాలపై సైబర్ సెక్యూరిటీ బ్యూరో విరుచుకుపడింది. ఆపరేషన్ క్రాక్‌డౌన్ పేరిట ఏకకాలంలో తెలంగాణలోని 16 జిల్లాల్లో సైబర్ క్రైం పోలీసులు దాడులు నిర్వహించారు. 137 బ్యాంకుల్లో అనుమానాస్పద లావాదేవీలు కొనసాగిస్తున్న 1,888 మంది నేరగాళ్లకు సంబంధించిన ఖాతాలను గుర్తించారు. ఈ బ్యాంకు ఖాతాల ద్వారా దేశవ్యాప్తంగా 9,431 సైబర్ నేరాల్లో డబ్బు బదిలీ జరిగిందని, తెలంగాణలో 782 సైబర్ నేరాలకు ఈ బ్యాంకు ఖాతాలకు సంబంధం ఉన్నట్లు గుర్తించామని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి తెలిపారు. 137 పోలీసు బృందాలు రంగంలో దిగాయని, మొత్తం 512 మంది పోలీసు అధికారులు ఈ సోదాల్లో పాల్గొన్నారని ఆయన వివరించారు. సుల్తాన్‌బజార్‌లోని ఒక బ్యాంకులో ఉన్న ఖాతా ద్వారా 496 సార్లు సైబర్ నేరగాళ్లకు డబ్బు బదిలీ జరిగిందని, అలాగే 4బ్యాంకులకు సంబంధించి 298 ఖాతాల్లో పెద్దఎత్తున అనుమానాస్పద లావాదేవీలు జరిగాయని, బ్యాంకు అధికారుల పాత్రపై విచారణ నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. త్వరలో పూర్తి వివరాలు వెల్లడిస్తామని డీజీపీ తెలిపారు.

## యూట్యూబర్ కోమలి సూసైడ్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 25:

విశాఖపట్నానికి చెందిన యూట్యూబర్ కోమలి (21) హైదరాబాద్‌లో ఆత్మహత్యకు పాల్పడింది. చదువు నిమిత్తం హైదరాబాద్ చేరుకున్న ఆమె, చిత్రపురి కాలనీలో నివాసం ఉంటోంది. తన అభిరుచి మేరకు యూట్యూబ్ వీడియోలు చేస్తూ మంచి గుర్తింపు తెచ్చుకుంది. అయితే, తమ ప్రాంతానికే చెందిన అఖిల్ రెడ్డి అనే సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌తో ఆమె కొంతకాలంగా ప్రేమలో ఉన్నట్లు తెలుస్తోంది. అతను కూడా యూట్యూబ్ వీడియోలు చేస్తుంటాడు. వీరిద్దరి మధ్య ప్రేమ విఫలం కావడంతో తీవ్ర మనస్తాపానికి గురైన కోమలి, తన గదిలో ఉరివేసుకుని బలవన్మరణానికి పాల్పడింది.తన కుమార్తె మరణానికి అఖిల్ రెడ్డి కారణమని, అతను ప్రేమ పేరుతో మోసం చేయడం వల్లే కోమలి ఆత్మహత్య చేసుకుందని ఆమె తల్లి మంగళవారం నాడు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

# ఇంటర్ పరీక్షలు తొలిరోజు ప్రశాంతం

(మొదటి పేజీ తరువాయి)

ఒక్క మాల్ ప్రాక్టీస్ కేసు కూడా నమోదు కాలేదని ఇంటర్ విద్య కార్యదర్శి కృష్ణ ఆదిత్య తెలిపారు. బుధవారం ఆయన సికింద్రాబాద్, మారేడుపల్లి ప్రాంతాల్లోని పలు పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. పరీక్షలను సజావుగా నిర్వహించేందుకు బోర్డు జారీచేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను కోరారు. పరీక్షల పర్యవేక్షణకు 75 ఫ్లయింగ్ స్క్వాడ్లు, 200 సిట్టింగ్ స్క్వాడ్లను నియమించినట్లు తెలిపారు. ఈ పరీక్షల్లో రాష్ట్రవ్యాప్తంగా 28,500 మంది ఇన్విజిలేటర్లు, 1,495 మంది చీఫ్ సూపరింటెండెంట్లు, 1,495 మంది వివిధ శాఖల అధికారులు పాల్గొంటున్నారని కృష్ణ ఆదిత్య వెల్లడించారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో తొలిరోజు పరీక్షకు 85,690 మంది విద్యార్థులు హాజరయ్యారు. కాగా, హైదరాబాద్ శివార్లలోని బాచుపల్లి-మల్లంపేట్ రోడ్డులో బుధవారం ఇంటర్ పరీక్షా పత్రాలు ట్రాఫిక్‌లో చిక్కుకున్నాయి. దీంతో మల్లంపేట్ ఎస్ఆర్ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్ష 15 నిమిషాలు ఆలస్యంగా ప్రారంభమైంది.

### సంస్కృతానికి బదులు హిందీ ప్రశ్నపత్రం

సంస్కృతం పరీక్ష రాయాల్సిన విద్యార్థికి హిందీ ప్రశ్నపత్రం ఇచ్చిన ఘటన బుధవారం మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల పట్టణంలోని చైతన్య జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రంలో చోటుచేసుకున్నది. పట్టణంలోని ఓ ప్రైవేట్‌కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న మణిదీప్ అనే విద్యార్థికి స్థానిక చైతన్య జూనియర్ కళాశాలలో పరీక్ష కేంద్రం కేటాయించారు. మొదటి రోజు తెలుగు, హిందీ, అరబిక్, సంస్కృతం, ఉర్దూ పరీక్షలు నిర్వహించగా.. సంస్కృతం పరీక్ష రాయాల్సిన మణిదీప్‌కు ఇన్విజిలేటర్ హిందీ ప్రశ్నపత్రం ఇచ్చారు. సంస్కృత ప్రశ్నపత్రాన్ని హిందీ భాషలోనే ఇస్తారేమోనని భ్రమపడి.. ఆ విద్యార్థి హిందీ ప్రశ్నపత్రంలోని ప్రశ్నలకు సంస్కృతంలో జవాబులు రాశాడు. పరీక్ష పూర్తయిన అనంతరం ఇంటికి వెళ్లి తన తండ్రి యాదయ్యకు ఈ విషయం చెప్పాడు. యాదయ్య వెంటనే మణిదీప్‌ను వెంటబెట్టుకొని పరీక్ష కేంద్రం వద్దకు వెళ్లి చీఫ్ సూపర్‌వైజర్ అరుణ, ఏసీఎస్ ఆంజనేయులు, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్ కరణ్‌జీరావులను నిల దీశారు. దీంతో పొరపాటు జరిగినట్లు పరీక్ష కేంద్రం అధికారులు గుర్తించి.. డీఐఈవో, డీఈసీల దృష్టికి తీసుకెళ్లారు. విచారణ కోసం సీఎస్, ఏసీఎస్, డీవో, విద్యార్థి, విద్యార్థి తండ్రిని మహబూబ్‌నగర్‌కు రావాలని సూచించడంతో వారంతా అక్కడికి వెళ్లారు. కాగా, ఇన్విజిలేటర్ పొరపాటు వల్ల తన కుమారుడికి ఒక సంవత్సర కాలం వృథా కానుందని యాదయ్య ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఘటనపై పరీక్షల నిర్వహణ అధికారి కరణ్‌జీరావుకు జిల్లా ఎగ్జామినేషన్ కమిటీ కన్వీనర్ కౌసర్ జహాన్ షోకాజు నోటీసు జారీచేశారు.

### కన్నతల్లులు మృతి.. కన్నీళ్లతోనే పరీక్షకు..

ఇంటర్ పరీక్షల మొదటి రోజు ఇద్దరు విద్యార్థులు పుట్టెడు దుఃఖంతో పరీక్ష రాయాల్సి వచ్చింది. జగిత్యాల జిల్లాలోని జగిత్యాల అర్బన్ హౌసింగ్ కాలనీ(నూకపల్లి)కి చెందిన కనగల లక్ష్మణ్‌బాబు-అనూషల పెద్ద కుమార్తె రమ్యశ్రీ ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతోంది. అనూష మంగళవారం కెనాల్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడింది . ఆ బాధను దిగమింగుకున్న రమ్యశ్రీ పరీక్షకు హాజరైంది. తర్వాత తల్లి అంత్యక్రియల్లో పాల్గొంది. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలో నివాసముండే గోపులారం రమేశ్, కల్పన దంపతులకు రవితేజ, హిమశ్రీ సంతానం. కల్పన శంకర్‌పల్లిలోని కేజీబీవీ పాఠశాలలో కంప్యూటర్ టీచర్‌గా పనిచేస్తూ.. అనారోగ్యంతో మంగళవారం రాత్రి మృతి చెందింది. కుటుంబసభ్యులు మృతదేహాన్ని స్వగ్రామమైన సంగారెడ్డి జిల్లా కొల్లూరుకు తరలించారు. ఇంటర్ చదువుతున్న రవితేజ.. తల్లి మరణించిన దుఃఖంతోనే పరీక్షకు హాజరయ్యాడు.



# అంబేద్కర్ విగ్రహం ధ్వంసంపై అట్టుడికిన ప్రజా సంఘాలు

- నిందితులను అరెస్టు చేయకుంటే ఆందోళన ఉధృతం చేస్తాం
- మోమిన్ పేట్‌లో భారీ ర్యాలీ, మానవహారం
- అంబేద్కర్ ప్రజా సంఘం సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, బేగరి నర్సింలు





మహేశ్వరం ఫిబ్రవరి 25 వార్త వేదిక సూర్య

అంబేద్కర్ విగ్రహం ధ్వంసం చేసిన నిందితులను వెంటనే అరెస్టు చేయాలని, లేనిపక్షంలో ఆందోళన ఉధృతం చేస్తామని ప్రజాసంఘాల నాయకులు హెచ్చరించారు. మోమిన్ పేట్ మండలం, అమ్రాది కలాన్ గ్రామంలో గత శనివారం అర్ధరాత్రి అంబేద్కర్ విగ్రహంపై కొందరు దుండగులు దాడి చేసి ధ్వంసం చేసిన ఘటన విధితమే. మూడు రోజులు గడుస్తున్నా ఇంకా నిందితులను గుర్తించడంలో పోలీసులు వహిస్తున్న నిర్లక్ష్యంపై నిరసన వ్యక్తం చేస్తూ మంగళవారం మోమిన్ పేట్ మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అంబేద్కర్ ప్రజా సంఘం రాష్ట్ర అధ్యక్షులు కట్టెల మల్లేశం, జై భీమ్ యూత్ ఇండియా రాష్ట్ర నాయకులు నడిమిదొడ్డి శ్రీనివాస్, బుద్ధ విజ్ఞాన కేంద్రం వ్యవస్థాపక అధ్యక్షులు బేగరి నర్సింలు మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేయడం అంటే రాజ్యాంగం పైన దాడి చేయడమే అవుతుందన్నారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగాలపై గౌరవం లేని వ్యక్తులే ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడతారని తెలిపారు. ప్రపంచవ్యాప్తమైన అంబేద్కర్ భావజాలాన్ని ఇలాంటి చిల్లర చేష్టల ద్వారా నిలువరించలేరని స్పష్టం చేశారు. ఈ దేశంలో నూటికి 85 శాతంగా ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ, అగ్రకుల మహిళలకు అంబేద్కర్ నిలువెత్తు జీవితం అన్నారు. ఈ వర్గాల సమగ్ర అభివృద్ధికి బాటలు వేసిన అంబేద్కర్ విగ్రహాన్ని చూసి మనువాదులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. ఎన్ని కుట్రలు చేసినా అంబేద్కర్ ఆలోచనను ఆపడం సాధ్యం కాదని స్పష్టం చేశారు. రానున్న కాలంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు ఏకమై వారి జీవితాలను నిలబెడుతున్న రాజ్యాంగాన్ని కాపాడుకోవడం కోసం సమిష్టి ఉద్యమాలు చేస్తారని తెలిపారు. సమ సమాజం వల్లనే దేశం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందన్న అంబేద్కర్ భావజాలాన్ని సహించలేని ఉన్మాద శక్తులు ఈ సమాజాన్ని విచ్ఛిన్నం చేయడం కోసం కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. కానీ భారతదేశ బహుజనుల ముందు ఇవి ఏమాత్రం సాగవని హెచ్చరించారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహంపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా సరే కఠినంగా శిక్షించాల్సిందేనని డిమాండ్ చేశారు. మూడు రోజులు గడుస్తున్నప్పటికీ ఈ విషయంలో నిందితులను గుర్తించకపోవడం పోలీసుల నిర్లక్ష్యమేనని అన్నారు. ఇప్పటికైనా నిందితులను గుర్తించి 24 గంటలలో అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దీనిని ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అమ్రాది కలాన్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘం నాయకులు ఎవాన్, ఆనందం, అమోస్, మండలంలోని వివిధ గ్రామాల అంబేద్కర్ యువజన, బహుజన సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించాలి

### కొండమల్లేపల్లి ఎస్సై అజ్మీర్ రమేష్‌కు ఫిర్యాదిస్తున్న కొండమల్లేపల్లి ఫోటోగ్రాఫర్స్



దేవరకొండ ఫిబ్రవరి 25(వార్త వేదిక సూర్య):

తేదీ-22-2-2026 న తిరుమలగిరి మండల కేంద్రంలోని శ్రీ శివం గార్డెన్ ఫంక్షన్ హాల్ లో నూతన పట్టు వస్త్రాలంకరణ ప్రోగ్రామ్ నిమిత్తం ఫోటో వీడియో తీయడానికి నిడమనూరు కి చెందిన మధు హోలియా కు చెందిన నాగరాజు అక్కడికి వెళ్లడం జరిగింది. స్టేజి ప్రోగ్రామ్ అయ్యాక సాయంత్రం 5:30 సమయంలో ఫంక్షన్ బేబీని బయట గార్డెన్లో ఫొటోస్ తీస్తున్న సందర్భంలో తిరుమలగిరి మండలం కొంపల్లి గ్రామానికి చెందిన లింగాల నగేష్ రాజయ్య ఇద్దరు సొంత అన్నదమ్ములు బాగా తాగి వచ్చి స్టేజి దగ్గర ఫొటోస్ తీయమని మా ఫోటోగ్రాఫర్లను అడగడం జరిగింది. స్టేజి దగ్గర ప్యాక్ చేసాము మీకు ఇక్కడ గార్డెన్ లో తీస్తాను అని మధు అనే ఫోటోగ్రాఫర్ బదులిచ్చాడు. మాకు అక్కడే కావాలి అని వాళ్ళు అనడంతో ఒక ఐదు నిమిషాలు వెయిట్ చేయండి బేబీని ఫోటో తీసుకొని స్టేజ్ దగ్గరికి వెళ్దాం అని ఫోటోగ్రాఫర్ మధు చెప్పడం జరిగింది. కోపోద్రిక్తుడైన సదరు నిందితులు వల్గర్ లాంగ్వేజ్ తో మాట్లాడుతూ తనపై దాడి చేయడం జరిగింది. దాడి చేస్తున్న తరుణంలో ఫోటోగ్రాఫర్ మధు చేతిలో ఉన్న కెమెరాలు అక్కడే ఉన్న ఒక మహిళకు అప్పజెప్పడం జరిగింది. ఆ సమయంలో ఒకరు ఫోటోగ్రాఫర్‌ని కిందపడేసి కొడుతూ ఉంటే మరొకరు మహిళ చేతులో ఉన్న కెమెరాని నాలుగు సార్లు నేలకేసి కొట్టడం జరిగింది. దీనితో మా ఫోటోగ్రాఫర్ కి తీవ్రంగా గాయాలతో పాటు, 6 లక్షల విలువైన కెమెరా పూర్తిగా ధ్వంసం అయింది. ఇలాంటి వికృత చర్యను చేసిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కొండమల్లేపల్లి ఎస్సై కి బుధవారం నాడు కొండమల్లేపల్లి ఫోటోగ్రాఫర్స్ అందరూ కలసి ఫిర్యాదు చేయడం జరిగినది కోరడం బాధ్యులపై కేసు నమోదు చేసి శిక్షించాలని వారు కోరారు శిక్షించకపోతే జిల్లా వ్యాప్తంగా ధర్నాలు రాస్తారోకోలు చేస్తాం. ఈ కార్యక్రమంలో అదాసు మురళి,ముదిగొండ మల్లేష్,కొమ్ము అంజి ,భూతరాజు భరత్ కుమార్, ఆంజనేయులు, శ్రీను, నాగరాజు, తదితరులు పలుగొన్నారు.



## మున్సిపల్ చైర్మెన్ దంపతులకు సన్మానం

మోత్కూరు, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య):

ఇటీవల నూతనంగా మున్సిపల్ చైర్మెన్‌గా ఎన్నికైన గడ్డం స్వప్న సోమనర్సయ్య లను బుధవారం నాడు వ్యవసాయ మా ర్కెట్‌లో ఔట్ సోర్సింగ్ ఉద్యోగి సజ్జనం పాండు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఆత్మీయ సన్మానం చేశారు.

## మున్సిపల్ పాలకవర్గానికి ఆత్మీయ సన్మానం




మోత్కూరు, ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య)

ఇటీవల నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్మెన్, గడ్డం స్వప్న, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న లతోపాటు కౌన్సిల్ సభ్యులందరికీ ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రం సిబ్బంది బుధవారం శాలువాలతో ఆత్మీయ సన్మానం చేశారు.

## జాతర మల్టీ రెస్టారంట్‌ను ప్రారంభించిన కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి



మహేశ్వరం ఫిబ్రవరి 25 వార్త వేదిక సూర్య

మహేశ్వరం మండల కేంద్రంలోని, ఎన్‌డి తండా సర్పంచ్ ఆంగోత్ అరుణ గోపాల్ నాయక్,జాతర మల్టీ చుసినె రెస్టారెంట్ ప్రారంభోత్సవంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గఇంచార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, హాజరై రెస్టారెంట్ ప్రారంభో త్సవంలో పాల్గొన్నారు, ఈ సందర్భంగా కెఎల్ఆర్ మాట్లాడుతూ, రెస్టారెంట్‌కు వచ్చిన కస్టమర్స్‌కు మంచి నాణ్యమైన భోజనం అందించాలని, అలాగే పరిశుభ్రత పాటించాలని, వచ్చిన కస్టమర్స్ తో మంచి క్రమశిక్షణ పాటించాలని తెలియజేశారు, ముందు ముందు రెస్టారెంట్ యజమాని ఇంకా ఉన్న ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకున్నారు, ఈ కార్యక్ర మంలో వివిధ గ్రామాల సర్పంచులు ఉపసర్పంచులు వార్డ్ మెంబర్స్, పార్టీ సీనియర్ నాయ కులు మాజీ సర్పంచ్లు మాజీ వార్డ్ మెంబర్స్, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ ప్రజలపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండిస్తూన్నాం

### బహుజన సంఘర్షణ సమితి బిఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గంధమల్ల యాదగిరి



మోటకొండూరు/వార్త వేధిక సూర్య :

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీల ప్రజలపై జరుగుతున్న దాడులను తీవ్రం గా ఖండిస్తూన్నమని బహుజన సంఘర్షణ సమితి-బిఎస్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు గంధమల్ల యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో దళితులు, గిరిజనులపై దాడులు, అవమానాలు, కులదూషణలు, భూసంబంధిత వివాదాల పేరుతో హింసాత్మక ఘటనలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా సూర్యాపేట జిల్లాలో కార్ల రాజేష్ లాకప్ మరణం పై ఎటు తేలకముందే పక్కనే ఉన్న భువనగిరి యాదాద్రి జిల్లా మోటకొండూర్ మండలంలోని నాంచారిపేట గ్రామంలో ఒక దళితుడు న్యాయవాది అయినందుకు జీర్ణించుకోలేక గంధమల్ల కరుణాకర్ పై కుల అహంకారంతో అవమానించి వారి తల్లిదండ్రులతో కాళ్ళు మొక్కించుకున్న పరిస్థితి ,దాని తర్వాత నాగర్ కర్నూల్ జిల్లా కొమ్మర గ్రామంలో చాకలి కులస్తుల పసికందును పొట్టను పెట్టుకున్న అగ్రకుల అహంకారులు ఇలాంటి వెన్నో చోటుచేసుకున్న సంఘటనలు రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కలిగిస్తున్నాయి. రోజురోజుకు పెరుగుతున్న ఈ దాడులు రాజ్యాంగ హామీలకు విరుద్ధంగా ఉండటమే కాకుండా సామాజిక సమానత్వానికి ముప్పుగా మారు తున్నాయి. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి సమాన హక్కులు, రక్షణ కల్పిస్తుందని స్పష్టంగా పేర్కొంటున్నప్పటికీ, భూమి, గౌరవం, ఉపాధి, సామాజిక హక్కుల విషయంలో ఎస్సీ, ఎస్టీ వర్గాలపై అన్యాయం కొనసాగుతోంది. కులవివక్షతో కూడిన దాడులు, బెదిరింపులు, సామూహిక అవమానాలు పెరగడం దురదృష్టకరం. ఇది కేవలం వ్యక్తిగత ఘర్షణలుగా కాకుండా సామాజిక నిర్మాణంలో ఉన్న అసమానతల ప్రతిబింబంగా చూడాలాన్నారు. ప్రభుత్వం వెంటనే ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులను వేగవంతంగా నమోదు చేసి, ప్రత్యేక కోర్టుల ద్వారా త్వరితగతిన విచారణ జరపాలి.బాధితులకు తక్షణ ఆర్థిక సహాయం, రక్షణ కల్పించాలి, దాడులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుని, రాజకీయ ప్రవేశం లేకుండా న్యాయం జరగేలా చూడాలనీ వారు డిమాండ్ చేశారు. ప్రతి జిల్లాలో శాంతి భద్రతలపై ప్రత్యేక సమీక్ష నిర్వహించాలి, గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టి కులవివక్షను నిర్మూలించేందుకు చర్యలు తీసుకోవాలి. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి, పోలీసు శాఖ ఉన్నతాధికారుల దృష్టికి, మానవ హక్కుల కమిషన్ దృష్టికి, అలాగే రాష్ట్ర మరియు జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు గంధమల్ల యాదగిరి తెలిపారు. అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా ప్రజాసంఘాలతో కలిసి ఉద్యమ కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్రంలో సామాజిక న్యాయం కేవలం నినాదంగా కాకుండా అమలులో కనిపిం చాలి. ఎస్సీ, ఎస్టీ ప్రజల భద్రత, గౌరవం కాపాడటం ప్రభుత్వం మరియు పోలీసు వ్యవస్థల బాధ్యత" అని ఆయన స్పష్టం చేశారు. కాబట్టి పోలీసులు వెంటనే ఎస్సి, ఎస్టీ కేసు పైన వెంటనే చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

# రెండు నెలల పసి కూనను కాళ్ళతో తన్ని చంపిన అగ్రవర్ణ పెత్తందారులను వెంటనే అరెస్ట్ చేయాలి


### కల్లూరి మల్లేశం సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు



ఆలేరు నియోజకవర్గం/వార్త వేధిక సూర్య :

నాగర్ కర్నూల్ జిల్లాలో కుమ్మెర మల్లన్న జాతరలో దళిత, రజక కుటుంబ వ్యక్తులను కులం పేరుతో దూషించి, తీవ్రంగా కొట్టి హింసించి, రెండు నెలల పసికూనను కాళ్ళతో తన్ని చంపిన అగ్రవర్ణ పెత్తందారీ దుర్మార్గులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని ఖావీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం రోజున ఆలేరు పట్టణ కేంద్రంలో కులదురహంకర దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కల్లూరి మల్లేశం మాట్లాడుతూ కుమ్మరెలో జరిగిన మల్లన్న జాతరలో దైవదర్శనానికి వచ్చిన రజక కుటుంబానికి చెందిన గణేష్ మౌనిక దంపతులను ఆ గ్రామ సర్పంచ్ తుకారాం రెడ్డి ఆయన అనుచరులు శ్రీనివాసరెడ్డి ఇతరులు అడ్డుకొని ఘర్షణకు దిగి గణేష్ పై దాడి చేసి దండం పెట్టిన , వేడుకొని వాళ్ల కళ్ళ దగ్గర రెండు నెలల చిన్న పాపను వాళ్ల కాళ్ల దగ్గర పెట్టిన కనకరించకుండా కాళ్లతో తన్ని పశువులగా ప్రవర్తించి కళ్ళతో తన్ని శిశువుని హత్య చేసిన దుండగులపై నేటికీ హత్యానేరం కేసు నమోదు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. కేవలం బిఎన్ఎస్ 194 సెక్షన్ నమోదు చేయడం అంటే అనుమానాస్పద మృతిగా , ఆత్మహత్యగా కేసు నమోదు చేసి చేతులు దులుపుకోవడం హంతకులను కాపాడటమే నన్నారు. కులదురహంకర హత్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని లేని పక్షంలో ఖావీ ఆధ్వర్యంలో పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖావీ జిల్లా కమిటి సభ్యులు హీూ ఇక్బాల్, మండల కార్యదర్శి దూపాటీ వెంకటేష్, సీనియర్ నాయకులు మొరిగాడి చంద్రశేఖర్,నాయకులు మొరిగాడి రమేష్, నల్లమాస తులసయ్య,వడ్డేమాని బాలరాజు, గనగాని మల్లేష్, కాసుల నరేష్, భాస్కర్, ఐలయ్య, అశోక్, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



రామన్నపేట (వార్త వేదిక సూర్య ):

రామన్నపేట మండలం దుబ్బాక గ్రామానికి చెందిన పోనుగోటి లింగారావు కుమార్తె వివా హము పట్టణ కేంద్రంలోని గరిక వేదశ్రీ గార్డెన్ లో జరగగా మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పోషబోయిన మల్లేశం, మాజీ ఎంపీపీ నీల దయాకర్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బందెల రాములు,మాజీ ఎంపీటీసీలు దోమల సతీష్,ఎండి అమీర్, గ్రామ శాఖ అధ్యక్షుడు గుండాల రాంబాబు, ఉప సర్పంచ్ చొప్పరి నరసింహ, వార్డు మెంబర్లు బైరోజు పురుషోత్తం, తదితరులు పాల్గొనడం జరిగింది.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన సర్పంచ్ బట్కీర్ జ్యోతి బీరప్ప



యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య :

బొమ్మలరామరం మండలం నాగినేనిపల్లి గ్రామానికి చెందిన చిక్క ఉషారాణి కుమార్తె మానస రాధాకృష్ణ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రామ సర్పంచ్ బట్కీర్ జ్యోతి బీరప్ప .ఆడపడుచు కట్నం కింద 5000 రూపాయలు వాడు సభ్యులు సల్ల నరసింహ 2,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగింది.

## భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని రోడ్డు వెడల్పు చేపట్టాలి

### సిపిఎం సీనియర్ నాయకులు గాజుల ఆంజనేయులు



వలిగొండ:ఫిబ్రవరి 25(వార్తా వేదిక సూర్య)

భవిష్యత్ తరాలను దృష్టిలో పెట్టు కుని రాబోయే రోజుల్లో ఇబ్బం దులను అధిగమించేందుకు రోడ్డు వెడల్పు చేయాలని సిపిఎం సీనియ ర్ నాయకులు గాజుల ఆంజనేయు లు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని చిత్తా పురం గ్రామం నుండి గోపరాజుపల్లి వరకు దాదాపు 33 ఫీట్ల నక్ష రోడ్డు ఉండేది . కాలక్రమేనా అది కాస్త 12 నుండి 13 ఫీట్ల వరకే పరిమితమైంది. దీనివల్ల రవాణా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడడంతో రెవెన్యూ అధికారులు వెంటనే సర్వే చేపించి రోడ్డుపై రెండు వాహనాలు వెళ్లే విధంగా రోడ్డు వెడల్పు చేయాలని ఆయన కోరారు. అధికారులు స్పందించని పక్షంలో రెండు గ్రామాల అన్ని రాజకీయ పార్టీలను కలుపుకొని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపడతామని ఆయన హెచ్చరించారు.

## చిన్న కందుకూరులో టిఎక్స్ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్



యాదగిరిగుట్ట రూరల్ ఫిబ్రవరి 25/వార్తా వేదిక సూర్య :

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని చిన్న కందుకూరు గ్రామపంచా యతీ ఆధ్వర్యంలో టీ ఎక్స్ హాస్పిటల్ ఉప్పల్ వారి సహకారంతో మెగా హెల్త్ క్యాంపు నిర్వహించారు.ఈ హెల్త్ క్యాంపులో గ్రామంలోని వృద్ధులు మహిళలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. డాక్టర్లు పలువురికి టెస్టులు చేసి తగిన మందులు అందజేశారు.ఈ కార్యక్రమం లో చిన్న కందుకూరు గ్రామ సర్పంచ్ బొల్లారం లింగస్వామి, ఉప సర్పంచ్ కాటం.శ్రీకాంత్ మరియు వార్డు సభ్యులు, నమిలే జైపాల్, ఎర్ర ప్రసాద్, దొడ్డి వినయ్, ఎర్ర గౌరీ, గడ్డం కనకరాజు, ఎర్ర మల్లయ్య, దొడ్డి సంతోష, గడ్డం స్వాతి, ఎర్ర కవిత, మరియు మాజీ సర్పంచులు ఉపసర్పంచ్లు వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించిన టిఎక్స్ హాస్పిటల్ బృందానికి, చిన్న కందుకూర్ గ్రామపంచాయతీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

## బాధ్యతతో సురక్షితమైన ప్రయాణం సాగించాలి: ఎస్సై ఎమ్ తేజం రెడ్డి



గుండాల వార్తవేదిక సూర్య ఫిబ్రవరి బుధవారం 25 :

ప్రతి ఒక్కరూ బాధ్యతతో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ సురక్షితమైన ప్రయాణం సాగించాలని గుండాల మం డల ఎస్సై ఎమ్ తేజం రెడ్డి అన్నారు. రోడ్డు భద్రత భాగం గా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వార్తవేదిక సూర్య విలేకరితో ఆయన మాట్లాడారు.ఈ సంద ర్భంగా ఎస్సై మాట్లాడుతూ అతివేగం, మద్యం మత్తులో వాహనాలు నడపడం, ట్రాఫిక్ నిబంధనలు పట్టించుకోక పోవడం వలన రోజురోజుకూ రోడ్డు ప్రమాదాలు పెరుగు తున్నాయని తెలిపారు. చిన్న నిర్లక్ష్యం పెద్ద ప్రమాదానికి దారితీస్తుందని, విలువైన ప్రాణాలు కోల్పోయి అనేక కుటుంబాలు తీవ్ర విషాదంలో మునిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారులపై వేగం నియంత్రణ, సరైన దూరం పాటించడం, ఓవర్‌టేకింగ్ సమయంలో జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత అవసరమని సూచించారు.హెల్మెట్ లేకుండా ద్విచక్ర వాహనాలు నడపడం, సీట్‌బెల్ట్ లేకుండా కార్లు నడపడం చట్ట విరుద్ధమే కాకుండా ప్రాణాలకు ముప్పు అని చెప్పారు. యువత ముఖ్యంగా ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని, మొబైల్ ఫోన్ వినియోగం డ్రైవింగ్ సమయంలో పూర్తిగా నివారించాలని హెచ్చరించారు.వాణిజ్య, వర్తక వ్యాపారులు తమ వద్ద పనిచేస్తున్న డ్రైవర్లు, సిబ్బందికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించాలని, సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని తెలిపారు. రోడ్డు మీద మన ప్రాణాల భద్రత మన చేతుల్లోనే ఉందని, నియమాలు పాటించడం ద్వారా మనతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడవచ్చని ఎస్సై స్పష్టం చేశారు.

## ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఎన్నికలు

నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య)

ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక కోసం మార్చి 15 న నల్లగొండ జిల్లా కేంద్రంలోని పిఆర్టియు భవనంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు తెలంగాణ హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి శ్యామల పవన్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల అధికారిగా నల్లగొండ పట్టణానికి చెందిన గుత్త రవీంద్రనాథ్ అడ్వకేట్ ని నియమించడం జరిగినది అని వారు తెలిపారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శుల ఎన్నికలలో పాల్గొనేవారు మార్చ్ 6 నుండి 10 వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల అధికారి గుత్తా రవీంద్రనాథ్ అడ్వకేట్ హౌస్ నెంబర్ 9-1658/ఎ చంద్రగిరి విలాస్ పిట్టంపల్లి రోడ్డు నల్లగొండపి వద్ద, మీ నామినేషన్లను అందించవలెను అని వారు తెలిపారు. ఇతర వివరాలకు ఎన్నికల అధికారి గుత్తా రవీంద్రనాథ్ అడ్వకేట్ సెల్ నెంబర్ 9603443750 ని సంప్రదించవలెను అని వారు తెలిపారు.

## జాతీయ స్థాయి స్కాలర్షిప్‌కి ఎంపికైన విద్యార్థులు

### తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాల ముగ్గురు విద్యార్థులు



**మహేశ్వరం ఫిబ్రవరి 25 వార్త వేదిక సూర్య**

మహేశ్వరం మండలం తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు జాతీయ స్థాయిలో నిర్వహించిన పోటీ పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి, ఒకే ప్రభుత్వ పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు జాతీయ స్థాయి ఉపకార వేతనానికి అర్హత సాధించారు. ఎనిమిదో తరగతి ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభను గుర్తించి, వారి ఉన్నత విద్యకు ఆర్థిక సహాయం అందించే లక్ష్యంతో డైరెక్టర్ ఆఫ్ ఎడ్యుకేషన్, ఢిల్లీ ఆధ్వర్యంలో ఈ జాతీయ స్థాయి పోటీ పరీక్ష నిర్వహించబడింది. ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థికి రూ.48,000 నగదు ఉపకార వేతనంతో పాటు మెరిట్ సర్టిఫికెట్ అందజేయనున్నారు. తుమ్మలూరు ప్రభుత్వ పాఠశాల నుండి రాజమోని కుమార్, లాచులూరి రోహిత్, మంచాల బిందు ప్రియ, ఈ ప్రతిష్ఠాత్మక విజయాన్ని సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు చంద్రమౌలి, ఇతర ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ, ఈ పాఠశాల నుండి అనేక మంది విద్యార్థులు మండల స్థాయిలో నిర్వహించిన మ్యాథ్స్ మరియు సైన్స్ టాలెంట్ టెస్టుల్లోనూ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి ఎంపికయ్యారని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇంటర్ ప్రథమ సంవత్సరం ప్రవేశ పరీక్షల్లోనూ మంచి ఫలితాలు సాధిస్తూ ఉచిత కళాశాల అవకాశాలు పొందుతున్నారని పేర్కొన్నారు. ఈ ఫలితాలు ప్రభుత్వ పాఠశాలల విద్యా ప్రమాణాలకు స్పష్టమైన నిదర్శనమన్నారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఇలాంటి అవకాశాలు అందేలా నిరంతరం ప్రోత్సహిస్తూ, ప్రతి సంవత్సరం పదవతరగతి పూర్తి చేసిన విద్యార్థులని గురుకుల, ఎంజేపీటీ, సోషల్ వెల్ఫేర్, డి ఆర్ డి ఏ లాంటి పోటీ పరీక్షలలో ప్రోత్సాహిస్తూ విద్యార్థుల ఉన్నత చదువుల కోసం సహకారం అందిస్తున్నటువంటి పాఠశాల పూర్వ విద్యార్థి కటికల యాదగిరి,కి అభినందనలు తెలిపారు. అలాగే గ్రామ సర్పంచ్ తుమ్మటి అండాలు కృష్ణ , ఇతర గ్రామ పెద్దలు విద్యార్థులను ఘనంగా అభినందిస్తూ, వారు భవిష్యత్తులో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వారి ఉన్నత విద్యకు అవసరమైన సహాయాన్ని గ్రామం తరఫున అందిస్తామని హామీ ఇచ్చారు.

## మహేశ్వరంలో జాతర మల్టీ రెస్టారెంట్‌ను ప్రారంభించిన ఎన్.డి తండా గ్రామ సర్పంచ్ అరుణ గోపాల్ నాయక్






**మహేశ్వరం ఫిబ్రవరి 25 వార్త వేదిక సూర్య**

ఆహా ఏమి రుచి ఎక్కడ ఇది మహేశ్వరం జాతర రెస్టారెంట్ లో భోజనం ప్రియులకు రుచికరమైన అన్ని రకాల వంటకాలతో భోజన ప్రియులను సంతోషపెట్టే విధంగా జాతర రెస్టారెంట్లో దొరుకుతుందని ఎన్.డి తండా గ్రామ సర్పంచ్ అరుణ గోపాల్ నాయక్ తెలిపారు .రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండల కేంద్రంలో జాతర రెస్టారెంట్ ను ఎన్.డి తండా గ్రామ సర్పంచ్ అరుణ గోపాల్ నాయక్, ఘనంగా ప్రారంభించారు,ఈ సందర్భంగా గోపాల్ నాయక్, మాట్లాడుతూ, అన్ని రకాలుగా రుచుకోరమైన వంటకాలు, మా రెస్టారెంట్ లో అన్ని రకాల బిర్యానీ మిల్స్ రుచికరమైన వంటకాలు అందుబాటులో ఉంటాయని, మిల్స్ ఆర్డర్ పై సప్లై చేయబడును, మా రెస్టారెంట్ లో రుచికరమైన భోజనం అందుబాటులో ఉంటుందని గోపాల్ నాయక్, తెలిపారు. భోజన ప్రియులకు మా వద్దకు వచ్చే కస్టమర్లకు ఇంటి భోజనం ఉండేవిధంగా అన్ని రకాల వంటకాలతో కస్టమర్లు మన ఇంటి భోజనం విధంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని నాణ్యమైన భోజనాలు రుచికరమైన వంటకాలతో కస్టమర్లను ఆకట్టుకునే విధంగా ఎప్పుడు ఒకే విధంగా ఉంటుందని కస్టమర్లను సంతృప్తి పరిచే విధంగా ఉంటుందని గోపాల్ నాయక్ తెలిపారు . మహేశ్వరం గ్రామ ప్రజలు మహేశ్వరం కొచ్చేవారు ఎవరైనా సరే మా జాతర రెస్టారెంట్ కు వచ్చి భోజనం చేసి వెళ్లవలసిందిగా ఆయన కోరారు.

## మార్నింగ్ వాక్‌లో సమస్యలు తెలుసుకుంటూ ముందుకు సాగుతున్న మున్సిపల్ వైస్ చైర్మెన్



**మోత్కూరు, ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య) :**

మున్సిపల్ పరిధిలో పాత బస్టాండ్, శ్రీకాంత్ చారి చౌరస్తా (చెరువు కట్ట) కొత్త బస్టాండ్ కాశవాడగూడెం ప్రాంతాలలో మార్నింగ్ వాకింగ్ లో భాగంగా బుధవారం ఉదయం మున్సిపల్ వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా,మున్సిపల్ సిబ్బందితో కలిసి మురికి కాల్వలు సిబ్బంది పని తీరును పరిశీలించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందితో మాట్లాడుతూ రోడ్లపై చెత్త చెదారం, లేకుండా చేయాలని, పట్టణంలో అన్ని వీధులలో చెత్త వాహనాలను పంపించి తడి, పొడి చెత్తను వేర్వేరు చేసి రాష్ట్రంలో ఉత్తమ స్వచ్ఛ మోత్కూరుగా తీర్చిదిద్దాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానికులు గడ్డం సోమ నర్సయ్య , బయ్యాని రాజు, సోమలింగం శేఖరాచారి మున్సిపల్ సిబ్బంది నర్సింహ్మాచారి,జంగ నాగరాజు బుర్ర రాము తదితరులు పాల్గొన్నారు.









# సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**ఆలేరు నియోజకవర్గం/వార్త వేధిక సూర్య :**

యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలం మల్లాపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, జాతీయ ఎస్టీ కమిషన్ మెంబర్ హుస్సేన్ నాయక్ పాల్గొన్నారు. ముందుగా జయంతి వేడుకల సందర్భంగా బోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించి అనంతరం సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు,ఆర్డీవో కృష్ణ రెడ్డి,డీఆర్డీఓ నాగిరెడ్డి గారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీర్ల అయిలయ్య సంత్ సేవాలాల్ మహారాజ్ బోధనలు సమాజానికి మార్గదర్శకమని పేర్కొన్నారు. బంజరాల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అన్నారు. గిరిజనుల సంస్కృతి సంప్రదాయంలను కాపాడిన మహానియడు,గిరిజనులను అహింస వైపు నడిపిన మహనీయుడు సేవ సత్యం సమానత్వం విలువలను బోధిస్తూ బంజరాల ఐక్యతకు సేవాలాల్ కృషిచేసారన్నారు.

# బేబీ మౌనిక ప్రాణాలు బలిగొన్న దోషులపై చట్టపరంగా కేసులు నమోదు చేసి కఠినంగా శిక్షించాలి..!

### నల్ల చంద్ర స్వామి మాదిగ

**ఆత్మకూరు (ఎం), ఫిబ్రవరి 25(వార్త వేదిక సూర్య):**



నాగర్ కర్నూలు జిల్లాలోని కుమ్మెర గ్రామ మల్లన్న జాతరలో చాకలి కులానికి చెందిన బేబీ మౌనిక ప్రాణాలను బలిగొన్న ఎనిమిది మంది రెడ్ల పై వెంటనే చర్యలు తీసుకొని చట్టపరంగా కఠినంగా శిక్షించాలని కోరుతూ ఆ బేబీ ఆత్మకు శాంతి చేకూరాలని ఆ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలోని ప్రధాన కూడలి భువనగిరి – మోత్కూర్ మెయిన్ రోడ్డు సెంటర్లో బేబీ మౌనిక కు నివాళులర్పించిన అనంతరం క్రొవ్వొత్తుల తో నిరసన ర్యాలీ చేపట్టడం ఎమ్మార్పియస్, ఎంఎస్పీ, బీసి బలహీన వర్గాల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత బలహీన వర్గాల ప్రజల పైన విపరీతంగా దాడులు దౌర్జన్యాలు పెరిగిపోవటానికి ఈ సంఘటన పరాకాష్టగా మిగులుతుందని కోదాడలో కర్ల రాజేష్ లాకప్ డెత్ సంఘటన మొదలుకొని నేటి వరకు అనేక హత్యలు అత్యాచారాల దాడుల్లో దౌర్జన్యాలకు అగ్రకుల అహంకారుల దుర్మార్గాలకు నిలయంగా తెలంగాణ రాష్ట్రం మిగిలిందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి తక్షణం స్పందించి మౌనిక ప్రాణాలను బలిగొన్న దుర్మార్గులపై వెంటనే చర్యలు చేపట్టే విధంగా పోలీస్ శాఖ ను ఆదేశించాలని ఆయన డిమాండ్ చేసినారు కొమ్మెర గ్రామం మల్లన్న జాతరలో కుల వివక్షతకు గురై రెండు నెలలు నిండని పసిపాప ప్రాణాలను బలిగొన్న దుర్మార్గులను అరెస్టు చేసి కఠిన శిక్షలు విధించేంతవరకు ఆ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు చివరకు అంటూ పోరాడుతామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఉప సర్పంచ్ మజ్జిగ నరేష్, వార్డు మెంబర్ గట్టు విశాల్, బీసీ బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కానుగంటి శ్రీశైలం కురుమ, ప్రజా సంఘాల నాయకులు పైళ్ల గోపాల్ రెడ్డి, ఎమ్మార్పియస్, ఎంఎస్పీ, బీసీ సంఘాల, ప్రజా సంఘాల నాయకులు ఎలగందుల విజయ్ పద్మశాలి, బాబు రజక,శిగ మల్లేష్ గౌడ్, భట్టు సైదులు మాదిగ,బూడిద వెంకన్న గౌడ్, మహేష్, ముప్పిడి పరుశరామ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# మార్చి 3న జరిగే శ్రీ రామలింగేశ్వర కల్యాణోత్సవానికి హాజరుకావాలని ఎమ్మెల్యే మార్కెట్ కమిటి చైర్మెన్‌లకు ఆహ్వానం





**మోత్కూరు, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య)**

స్థానిక శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో మార్చి 3న జరిగే కళ్యాణోత్సవానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ నూనె ముంతల విమల వెంకటేశ్వర్లు గౌడ్ లు హాజరుకావాలని ఆ ఆలయ కమిటీ చైర్మెన్ గుండగోని రామచంద్రు గౌడ్ కోరారు. బుధవారం ఈ మేరకు హైదరాబాద్ లోని వారి నివాసాలలో కల్యాణోత్సవ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బయ్యని రాజు, జనిగల శ్రీను, పాలోజు శేఖరా చారి, ఆలకుంట్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా రాజపేట రేణికుశీట శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి తిరు: కళ్యాణ మహోత్సవం

**యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య :**

యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండలం రేణికుశీట శ్రీగిరి సంకల్ప సిద్ధి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ద్వితీయ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతు న్నాయి బ్రహ్మోత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ స్వామి వారి తిరు: కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా దేవస్థానం కమిటీ సభ్యుల భక్తుల ఆధ్వర్యంలో వేద పండితులు వైదిక కార్యక్రమ నిర్వాహకులు యజ్ఞ చార్య శ్రీ పాంచరాత్ర ఆగమ పండితులు వైదిక రత్న ప్రవచనా శిరోమణి కళ్యాణ చక్రవర్తి యాగ్నిక విభూషణ్ శ్రీమాన్ మంగళగిరి నవీన్ ఆచార్యుల రుత్వికుల వేదమంత్రోచనలతో శ్రీ స్వామి వారి కళ్యాణ తంతును సన్నాయి మేళ తాళాలతో అత్యంత వైభవపే తంగా ఘనంగా నిర్వహించారు కళ్యాణ మహోత్సవానికి రేణికుశీట గ్రామం పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు సమర్పణ చేశారు కళ్యాణ అనంతరం భక్తుల హరే రామ హరే కృష్ణ రామనామ సంకీర్తనతో గోవింద నామస్మరణతో ఆలయ ప్రాంగణం అంతా భక్తి పారవశంతో మారుమోగింది అనంతరం భక్తులకు మహా అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు ఆలయ కమిటీ సభ్యులు భక్తులు శ్రీ స్వామివారి కళ్యాణ మహోత్సవానికి రాజాపేట మండలంలోని వివిధ గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసి ఈ స్వామివారి కళ్యాణ మహోత్సవం తిలకించి అన్నప్రసాదాలు స్వీకరించి శ్రీ స్వామి వారి అమ్మ వార్ల అనుగ్రహంకు పాత్రులైనారు సాయంత్రం రఘునాధపురం వెంకటేశ్వర భజన మండలి భక్త బృందం చే భజన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు.

## శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం నూతన కమిటీ ఎన్నిక

**మోత్కూరు, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య)**

మోత్కూరు మున్సిపల్ పరిధిలోని జామచెట్లబావి, కొండాపురం గ్రామాల మధ్య ఉన్న స్వయంభూ శ్రీ సీతారామచంద్రస్వామి రాముని బండ దేవస్థానం కమిటీని బుధవారం ఏకగ్రీ వంగా ఎన్నుకున్నట్లు ఆ కమిటీ అధ్యక్షులు బీసు భాషా గౌడ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపా రు. అధ్యక్షులు బీసు భాషా గౌడ్, ప్రధాన కార్యదర్శి నీల యాకస్వామి ముదిరాజ్, ఉపాధ్యక్షులు మొలకల మధు, బీసు రాంబాబు, బీసు రవి, దబ్బేటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శులు బీసు మల్లేష్, మన్నే నాగార్జున, సంయుక్త కార్యదర్శి బట్టు నరేష్, కల్వల రాము, మద్రి మధు, మన్నే బాలకృష్ణ, ప్రచార కార్యదర్శులు బీసు రంజిత్ కుమార్, సారగండ్ల జగన్నాథం, మద్రి కిరణ్, మన్నే వెంకటేశం కోశాధికారి మద్రి మల్లేష్ యాదవ్, సహాయ కోశాధికారి మన్నే నవీన్ గౌరవ సలహాదారులుగా బీసు శ్రీకాంత్ గౌడ్ , మన్నే అంజయ్య, బీసు సత్తయ్య లతో పాటు మరో 30 మందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నట్టు నూతన ఎన్నికైన అధ్యక్షులు భాషా గౌడ్ తెలిపారు. సంద ర్భంగా నూతన అధ్యక్ష, కార్యదర్శులు బాషా, యాకయ్య లు మాట్లాడుతూ ఆలయ అభివృద్ధి చేయడంలో నిరంతరం కృషి చేస్తామన్నారు. ఏకగ్రీవంగా ఎన్నుకున్న కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. అ నంత రం 9వ, వార్డు కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ గౌడ్‌తో పాటు ఆలయ కమిటీ మాజీ అధ్యక్ష, కార్యదర్శులు మొలకల మధు గనగాని నగేష్‌లకు ఆత్మీయ సన్మానం చేశారు.





# ఇంటర్మీడియట్ పరీక్ష కేంద్రాన్ని పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ

- పరీక్ష కేంద్రాల వద్ద బి ఎన్ ఎస్ సెక్షన్ 163 (144 సెక్షన్) అమలు
- పరీక్షల సమయంలో పట్టణంలోని అన్ని జిరాక్స్, ఇంటర్నెట్ సెంటర్లు మూసివేత




**నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య)**

జిల్లాలో ఫిబ్రవరి 25 నుండి మార్చి 18, 2026 వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ప్రగతి కళాశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని జిల్లా ఎస్పీ ఆకస్మికంగా సందర్శించి, పరీక్షల నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, సీసీ కెమెరాల పనితీరు, పోలీస్ సిబ్బంది డ్యూటీలను స్వయంగా పరిశీలించారు. పరీక్షల పారదర్శకతకు ఎలాంటి భంగం కలగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పరీక్ష కేంద్రాల వద్ద భారతీయ న్యాయ సంహిత (బి ఎన్ ఎస్) సెక్షన్ 163 (144 సెక్షన్) అమలులో ఉంటుందని స్పష్టం చేశారు. కేంద్రాల పరిసర ప్రాంతాల్లో గుంపులుగా తిరగడం పూర్తిగా నిషేధమని హెచ్చరించారు. పరీక్షలు పూర్తి అయ్యేంత వరకు కేంద్రాల పరిధిలో జిరాక్స్ సెంటర్లు, ఇంటర్నెట్ సెంటర్లు, ఇతర అనధికార కార్యకలాపాలు నిర్వహించరాదని ఆదేశించారు. పరీక్ష సమయాల్లో సంబంధిత సెంటర్లను మూసివేయించేలా చర్యలు తీసుకోవాలని పోలీస్ సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. పరీక్ష కేంద్రాల్లో సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, బ్లూటూత్ పరికరాలు తదితర ఎలక్ట్రానిక్ వస్తువులు పూర్తిగా నిషేధమని పేర్కొన్నారు. విద్యార్థులు నిబంధనలు కచ్చితంగా పాటించి, ప్రశాంతంగా పరీక్షలు రాయాలని సూచించారు. ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పరీక్షల కాలమంతా ప్రతి కేంద్రం వద్ద పోలీస్ బందోబస్తు, మొబైల్ పట్రోలింగ్, ప్రత్యేక నిఘా బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ పూర్తి స్థాయిలో అప్రమత్తంగా పనిచేస్తుందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.




## మోత్కూరు మున్సిపల్ పట్టణ సమాగ్రాభివృద్ధికి కలిసికట్టుగా కృషి..

### మున్సిపల్ చైర్మెన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య

**మోత్కూరు, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య )**

మోత్కూరు మున్సిపల్ సమాగ్రాభివృద్ధికి కౌన్సిల్ సభ్యులందరి తో కలిసికట్టుగా కృషి చేస్తానని మున్సిపల్ చైర్మెన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య అన్నారు. బుధవారం నాడు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులతో పరిచయ సాధారణ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మున్సిపల్‌లో ఉన్న 12 వార్డులలో ఏలాంటి సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని ఆయా సమస్యలను వీలైనంత త్వరగా పరిష్కరిస్తానని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్, వైస్ చైర్మెన్ పల్లెర్ల వెంకన్న గుప్తా, కౌన్సిల్ సభ్యులు కురిమిళ్ల ప్రమీల, సుల్తాన్ స్వామి , కొండ శోభ, మొగుళ్ల అనురాధ, గనగాని శైలజ, పన్నాల శ్రీవిద్య, బీసు శ్రీకాంత్, నల్ల మధు, కారు పోతుల వెంకన్న, మెంట రమణ తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ప్రారంభమైన ఇంటర్ పరీక్షలు



**మోత్కూరు, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య)**

నేటి నుంచి ప్రారంభమైన ఇంటర్ ప్రథమ సంవత్సర పరీక్షలు మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి రోజు ప్రశాంతంగా కొనసాగాయి. ఈ పరీక్షలకు మోత్కూరుతో పాటు గుండాల, ఆత్మకూరు (ఎం), అడ్డగూడూరు మండలాల విద్యార్థులు హాజరయ్యారు. 545 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా జనరల్ గ్రూప్ లో 417 మంది విద్యార్థులకు ముగ్గురు ఒకేషనల్ గ్రూప్ లో 128 మంది గాను ఐదుగురు హాజరు కాలేదని పరీక్ష కేంద్రం చీఫ్ సూపరిండెంట్ పి. విజయలక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ విద్యార్థులకు ఏలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాటు చేశామన్నారు. బుధవారం జరిగిన ఈ పరీక్ష కేంద్రాన్ని డి.ఈ.సి. రవీందర్, తహశీల్దార్ పి.జ్యోతి తనిఖీ చేశారు.

## ఇంటర్ ద్వితీయ పరీక్షలకు 457 విద్యార్థులు హాజరు

**మోత్కూరు, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య) ;**



నేటి నుంచి జరిగే ఇంటర్ ద్వితీయ పరీక్షలకు అన్ని ఏర్పాట్లు చేశామని మోత్కూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల చీఫ్ సూపరిం డెంట్ పి విజయలక్ష్మి తెలిపారు. బుధవారం ఆమె స్థానికంగా విలేకరులతో మాట్లాడుతూ ద్వితీయ సంవత్సరం పరీక్షకు 457 మంది విద్యార్థులు ఉన్నారని అందులో జనరల్ గ్రూపులో 362 ఒకేషనల్ 95 మంది విద్యార్థులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు నిర్వహించే ఈ పరీక్షలకు 30 నిమిషాల ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలన్నారు.

## పంచాయతీ సెక్రెటరీ పరామర్శించిన కొండమల్లేపల్లి పాలకవర్గం

**దేవరకొండ ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య ):**

కొండమల్లేపల్లి పంచాయతీ సెక్రెటరీ డాకు నాయక్ తన విధులు నిర్వహించుకుని మిర్యాలగూడ కి వెళ్తుండగా మార్గమధ్యంలో కారు అదుపుతప్పి చెట్టుకు ఢీకొనడంతో స్వల్ప గాయాలు తగిలాయి. విషయం తెలుసుకున్న కొండమల్లేపల్లి పాలకవర్గం ఈరోజు వెళ్లి పరామర్శించడం జరిగింది. ఈ సందర్భంలో కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగేందర్ రెడ్డి, వార్డ్ మెంబర్లు ఊరే నరేష్, గంట మల్లేష్, బిజిలి లింగం, వస్కుల శ్రీను, పర్వతం కొండలు, వస్కుల బక్కలయ్య తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందా

- రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల గుర్తింపు విషయంలో నిర్లక్ష్యం
- ప్రతి వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ప్రభుత్వం ఇవ్వాలి
- ఎలాంటి నిబంధనలు లేకుండా పని చేసే ప్రతి జర్నలిస్ట్‌కు అక్రిడేషన్ కార్డు ఇవ్వాలి
- జర్నలిస్టులను అవమానించే విధంగా ప్రభుత్వం నిర్ణయాలు
- అక్రిడేషన్ ఇచ్చేవరకు ప్రభుత్వంపై జర్నలిస్టులు పెద్ద ఎత్తున ఉద్యమించాలి
- మహేశ్వరం నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ అధ్యక్షుడు తడక నర్సింహా

**మహేశ్వరం, ఫిబ్రవరి 25, వార్త వేదిక సూర్య**

జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డు ఇవ్వలేని పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం ఉందా అని మహేశ్వరం నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ యూనియన్ అధ్యక్షుడు తడక నర్సింహా అన్నారు. సందర్భంగా తడక నర్సింహా మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల గుర్తింపు విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ జర్నలిస్ట్ సమాజాన్ని అవమానించే విధంగా నిర్ణయాలు తీసుకుంటుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టుల గుర్తింపు విషయంలో నిర్లక్ష్యం వహిస్తూ జర్నలిస్ట్ సమాజాన్ని అవమానించే విధంగా నిర్ణయాలు తీసుకోవడం సరైంది కాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 44 వేలకు పైగా అక్రిడిషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ కేవలం



ఎంపానల్మెంట్ కలిగిన కొన్ని పత్రికలకు, ఛానళ్లకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. హగోతంలో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు కలిగిన అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇచ్చారని గుర్తు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండున్నర సంవత్సరాలు గడిచిన అనేక పత్రికలకు ఇంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారని వాపోయారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ విషయంలో వివక్ష చూపుతూ చిన్న, మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థంగా మారుతుందని, దీనివల్ల ఎంతోమంది జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పునరాలోచించి ఆర్ఎన్ఐ, పీఆర్ఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న పత్రికలకు అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా డెస్క్ జర్నలిస్టుల అక్రిడిటేషన్ కార్డుల విషయంలో స్పష్టత ఇవ్వాలన్నారు. రేవంత్ రెడ్డి అధికారంలోకి రాక ముందుకు జర్నలిస్టులకు అన్ని హక్కులు సాధించుకునే విధంగా మా ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేస్తామని అన్ని రకాలుగా జర్నలిస్టులకు న్యాయం చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ఇప్పుడు జర్నలిస్టు తీవ్ర అన్యాయం చేస్తున్నారని సంఘాలు తీవ్రంగా ఆరోపిస్తున్నాయి.

# వేసవికి ముందే తాగునీటి భరోసా

- దోమడుగు 9వ వార్డులో బోర్ పునరుద్ధరణ
- గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్
- వార్డు కౌన్సిలర్ మద్ది సోని శేఖర్ రెడ్డి
- స్థానిక ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులతో కలిసి ప్రారంభం

**గుమ్మడిదల,వార్త వేదిక సూర్య, ఫిబ్రవరి 25:**

తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలతో గుమ్మడిదల మున్సిపల్ పాలకవర్గం చర్యలు ప్రారంభించింది. మున్సిపాలిటీ పరిధిలోని దోమడుగు 9వ వార్డులో నిలిచిపోయిన బోర్ కారణంగా నెలకొన్న ఇబ్బందులను పరిష్కరించేందుకు మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ ప్రత్యేక దృష్టి సారించారు. కొన్ని రోజులుగా బోర్ మోటార్ పనిచేయకపోవడం, నీటి మట్టం తగ్గిపోవడంతో స్థానికులు తాగునీటి కోసం ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పరిస్థితిని తెలుసుకున్న చైర్మన్ వార్డు



కౌన్సిలర్ మద్ది సోనీ శేఖర్ రెడ్డి, అధికారులతో కలిసి ప్రాంతాన్ని పరిశీలించి తక్షణమే పునరుద్ధరణ పనులు చేపట్టించారు. బోర్‌ను మరింత లోతుగా ప్రెస్సింగ్ చేసి మరమ్మతులు పూర్తి చేసి తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చారు. దీంతో వార్డు ప్రజలకు తాగునీటి సరఫరా మళ్లీ ప్రారంభమైంది. వేసవిలో నీటి కొరత తలెత్తకుండా అవసరమైన చోట అదనపు బోర్లు త్రవ్వించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో ఎక్కడైనా తాగునీటి సమస్య ఉంటే వెంటనే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు కొత్తపల్లి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు రాజశేఖర్, కుమార్ గౌడ్, మురళి, కత్తుల రమేష్, నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, హుస్సేన్, ఆకుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.







# ఘనంగా బ్రిలియంట్ స్కూల్ వార్షికోత్సవం వేడుకలు

**ఆత్మకూరు (ఎం), ఫిబ్రవరి 25(వార్త వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రం లో బ్రిలియంట్ స్కూల్ వార్షికోత్సవం కనులు పండుగగా అంగరంగ వైభవంగా పిఎస్ ఫంక్షన్ హాల్ లో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు వివిధ రకాల ప్రదర్శనలు ఇచ్చారు విద్యార్థుల తల్లితండ్రులు అధిక సంఖ్యలో హాజరైనారు పాఠశాల ప్రిన్సిపల్ ప్రతికంఠం పావని కోటేశ్వరి అధ్యక్షత వహించారు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రముఖ న్యాయవాది మహమ్మద్ అబ్దుల్ రహీం యంఇఓ కొత్త మహాదేవ రెడ్డి మాట్లాడుతూ మండల కేంద్రంలో యాజమాన్యం ఉత్తమ పాఠశాలను నడుపుతున్నారని అభినందించారు స్థానిక సర్పంచ్ బీసు ధనలక్ష్మి ఉప సర్పంచ్ మజ్జీగ నరేశ్ మాట్టాడుతూ విద్యార్థులను తీర్చిదిద్దిన ఉపాధ్యాయులను అభినందించారు. విద్యార్థులకు ధృవపత్రాలను బహుమతులు అందజేశారు. పాఠశాల చైర్మన్ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు మాట్లాడుతూ ఈ పాఠశాలలో చక్కనైన విద్య నందిస్తున్నామని విద్యార్థులు తల్లిదండ్రులు సహకరిస్తున్నారని అభినందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపీ పి. హేమలత రాజు కరస్పాండెంట్ శంతన్ రాజు మాజీ ఎంపిటిసీ యాస కవిత ఇంద్రారెడ్డి




గజరాజు కాశీనాథ్ మొదుగుకుంట సర్పంచ్ సోలిపురం ఎల్లారెడ్డి మాజీ ఎంపిపీ వైస్ చైర్మన్ కాలె మల్లేశ్ నేతాజీకి యువజన మండలి అధ్యక్షులు దొంతరబోయిన మురళీకృష్ణ రుక్మిణి పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.




## మంత్రిని కలిసిన గొల్ల కురుమ సంఘం నాయకులు

**గట్టుప్పల.ఫిబ్రవరి 25.వార్త వేదిక సూర్య:**

గత ప్రభుత్వం లో మునుగోడులో గొల్లకురుమలకు గొర్రెలపంపిణీ పథకంలో భాగంగా నగదును అకౌంట్లోవేసి ప్రభుత్వం అకౌంటును ఫ్రీజ్ చేయడం తో శుక్రవారం హైదరాబాద్ లో ఎమ్మెల్యే సాంబశివరావు ఎమ్మెల్సీ సత్యం ఆధ్వర్యంలో గొల్ల కురుమ నాయకులు మంత్రి ని కలిశారు. బ్యాంక్ అకౌంట్ పనిచేయక తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని తమ కనీసం అవసరాలకు కూడ బ్యాంక్ అకౌంట్ వాడుకోలేకపోతున్నారని వెంటనే ఆకౌంట్ ఫ్రీజుని ఎత్తివేసి లబ్ధిదారులకు యధావిధిగా డబ్బులు ఇవ్వడంతో పాటు పథకాన్ని కొనసాగించాలని మంత్రిని ఎమ్మెల్సీ సత్యం యాదవ్ కోరారు. ఈ కార్యక్రమంలో జక్కలి ఐలయ్య యాదవ్, మంగ వెంకటేశ్, కుండె సత్తయ్య, సురేష్ బూడిద లింగయ్య యాదవ్, గుండెబోయిన అయోధ్య యాదవ్, పంగ సురేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదువరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్



**దేవరకొండ ఫిబ్రవరి 25(వార్త వేదిక సూర్య):**

చింతపల్లి మండల పరిధిలోని గొడకొండ్ల గ్రామానికి చెందిన ఆర్కపల్లి సత్తమ్మ,సోమయ్య కుమారుడు శివప్రసాద్ --అఖిల గార్ల వివాహం మాల్ పట్టణం లో జె పి మహల్ ఫంక్షన్ హాల్ లో జరుగగా అట్టి కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ భిల్యా నాయక్ ఈ కార్యక్రమంలో మోతిరాం నాయక్, కిరణ్ నాయక్, పడకంటి శివ,మణి, నర్సింహ నాయక్,గడిగ లింగం గౌడ్, లక్ష్మినారాయణ, జైపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ జిల్లా కలెక్టర్ గారి దృష్టికి రాంపురం సమస్యను తీసుకెళ్తున్నగ్రామ సర్పంచ్ నేనావత్ అనిత లక్ష్మణ్ నాయక్



**దేవరకొండ ఫిబ్రవరి 25(వార్త వేదిక సూర్య)**

నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని పెద్ద అడిసర్లపల్లి మండల పరిధిలోని రాంపురం గ్రామపంచాయతీ పరిధిలో వివిధ సమస్యలపై నల్లగొండ జిల్లా కలెక్టర్ గారికి సమస్యలు వివరిస్తూనా రాంపురం గ్రామపంచాయతీ సర్పంచ్ నేనావత్ అనిత లక్ష్మణ్ నాయక్.

## పేదల ఇండ్లను అక్రమ కూల్చివేతను నిలిపి వేయాలి



**మోత్కూరు, ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య) :**

ఖమ్మం జిల్లా వెలుగుమట్ల గ్రామంలో గత 12 ఏళ్లుగా భూధాన భూమిలోని భూధాన బోర్డు ఇచ్చిన ప్రొసీడింగ్ ఆధారంగా హైకోర్టు ఆ భూమిలో పేదల ఇండ్లు కట్టుకోవచ్చని ఆదేశాలను పాటించి నివాసాలు ఏర్పాటు చేసుకున్న నిరుపేద ఇండ్లను అక్రమ నిర్మాణాల పేరుతో బుధవారం రెవెన్యూ అధికారులు పోలీసుల సహకారంతో కూల్చివేస్తున్నారని గ్రామీణ పేదల సంఘం జిల్లా అధ్యక్షులు కొంగరి మల్లయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం నాడు ఆయన మోత్కూరు లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోర్టు ఆదేశాలు అనుసరిస్తూ సుమారు 1000 మంది అక్కడ నివాసాలు ఏర్పాటు చేసుకున్నప్పటికీ కనీస నీటి వసతి విద్యుత్ సౌకర్యాలు పాలక ప్రభుత్వాలు నేటికీ కల్పించలేదన్నారు. ఇక్కడ ప్రజలకు అన్ని సౌకర్యాలు కల్పించాలని హైకోర్టు తీర్పు ఇచ్చినప్పటికీ రెవిన్యూ, పోలీస్ అధికారులు ఇక్కడ ప్రజలను అక్రమ దారులుగా చిత్రీకరిస్తూ ఇల్లు కూల్చి వేయడానికి అనేకసార్లు దాడులు చేశారని ఆరోపించారు. రియల్ ఎస్టేట్ వ్యాపారుల ముసుగులో ప్రభుత్వ పోలీస్ అధికారుల కలిసి ఈ దుశ్చర్యలకు పాల్పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పేదల జరుగుతున్న ఇండ్లపై ఓపిడిఆర్ జస్టి స్ చంద్రకుమార్ నేతృతంలో పదిమంది ప్రజాసంఘాల నాయకులతో ఒక నిజ నిర్ధారణ కమిటీ ఈ నెల 17 న ఏర్పాటు చేశారని ఆ నివేదికను వివరించడానికి బుధవారం అక్కడి విలేకరులతో మాట్లాడుతున్న క్రమంలోనే ప్రభుత్వ అధికారులు, వెయ్యి మంది పోలీసులు మూకుమ్మడిగా వచ్చి ఇండ్లను కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు మల్లయ్య చెప్పారు. ప్రజా ప్రభుత్వం చెప్పుకుంటున్న పేదల ఇండ్లపై ఖమ్మం జిల్లా మంత్రులు, ఆ జిల్లా అధికారులు తక్షణమే స్పందించి పేదల ఇండ్ల కూల్చివేత నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఈ ఇండ్ల కూల్చివేత నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరించుకోకపోతే ప్రజా సంఘాల సహకారంతో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో గ్రామీణ పేదల సంఘం మండల అధ్యక్ష , కార్యదర్శులు రుద్రవెల్లి నర్సింహ్మా జిట్ట గౌతమ్, సీనియర్ నాయకులు గంజి సత్తయ్య, కడమంచి యాదగిరి, కొంగరి మల్లేశం, గట్టయ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లికి సారే సమర్పించిన యాదగిరిగుట్ట ఆర్యవైశ్య నాయకులు



**యాదాద్రి భువనగిరి/వార్త వేధిక సూర్య :** యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ రేణుక ఎల్లమ్మ మంగళవారపు ప్రత్యేక పూజ సందర్భంగా యాదగిరిగుట్టకు చెందిన పలువురు ఆర్యవైశ్య నాయకులు సతి సమేతంగా విచ్చేసి అమ్మవారికి సారే చీర సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత మూడు శతాబ్దాలకు పైగా నిత్య దీపారాధనతో పాటు క్రమం తప్పకుండా ప్రతి మంగళవారం కైలాసపురం కాచారం శ్రీ వాసవి బసవలింగేశ్వర రేణుక ఎల్లమ్మ దేవాలయంలో భక్తులకు అన్న అన్నప్రసాద వితరణ మరియు అమ్మవారి ఆశీస్సులు అందే ప్రయత్నం చేస్తున్న దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు ప్రముఖ ఆధ్యాత్మికవేత్త డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి దంపతులు అభినందనీయులు అన్నారు. కార్యక్రమంలో డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి సతీమణి శ్రీమతి విజయలక్ష్మి, లెన్కలపల్లి శ్రీనివాస్ లావణ్య, ఎలకంటి మోహన్ స్వప్న, రంగా సత్యనారాయణ రేఖ, మురారి శెట్టి హరిబాబు విజయ, నంగునూరు భాను సౌజన్య, రంగా శేఖర్ లావణ్య, పోకల కృష్ణ విశాల, గందె శ్రీనివాస్ సంతోషి దంపతులు మరియు వివిధ ప్రాంతాల నుండి భక్తులు పాల్గొన్నారు.

## మొయినాబాద్‌లో రాజన్న బరోసా పథకం కింద రూ.51,000 మరొకరికి ఆర్థిక సాయం

**మున్సిపల్ వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్**



**మొయినాబాద్, ఫిబ్రవరి 25 వార్తా వేదిక సూర్య:** మొయినాబాద్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ గరుగు రాజు ముదిరాజ్ స్థానిక ఎన్నికల సందర్భంగా విడుదల చేసిన మేనిఫెస్టోలో రాజన్న బరోసా పథకాన్ని జీఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగలి శాంతమ్మ రెండో కుమార్తెకు అక్షరాల రూ.51,000 చెక్కును తన వంతు ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ సందర్భంగా గరుగు రాజు మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలబడటమే రాజన్న బరోసా పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఎన్నికల హామీలు కేవలం మాటల్లోనే కాకుండా చేసి చూపించాలనే సంకల్పంతో జీఆర్ ఫౌండేషన్ ద్వారా సహాయ కార్యక్రమాలు కొనసాగిస్తున్నామని చెప్పారు. పేద కుటుంబాల్లో చదువు, వివాహం, ఆరోగ్య అవసరాల కోసం ఇలాంటి ఆర్థిక సాయం ఎంతో ఉపయోగపడుతుందని అదేవిధంగా గ్రామంలో మరో చెక్కును. "రాజన్న బరోసా"పథకం ద్వారా కాసాల శ్యామ్-అనురాధ ల కుమార్తె కి రూ.51000/- చెక్కు తన వంతు ఆర్థిక సహాయం అందచేశారు.కుటుంబ సభ్యులు ఈ ఆర్థిక సహాయం అందించినందుకు గరుగు రాజుకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేశారు . ఈ సహాయం తమ కుటుంబానికి పెద్ద ఊరటగా నిలుస్తుందని, కష్టకాలంలో తోడుగా నిలిచినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. స్థానిక నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు అభినందనలు తెలిపారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామంలో కొనసాగిస్తానని గరుగు రాజు ముదిరాజ్ హామీ ఇచ్చారు. రాజన్న బరోసా పథకం ద్వారా చిలుకూరు లో మరిన్ని అర్హులైన కుటుంబాలకు సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటానని తెలిపారు.

## రాజన్న సిరిసిల్లలో యాంకర్ సుమ కనకాల, ఆర్టిస్ట్ బుల్లి రాజు సందడి



**రాజన్న సిరిసిల్ల, ఫిబ్రవరి 25(వార్త వేదిక సూర్య):** రాజన్న సిరిసిల్ల లోని గాంధీ చౌక్ లో 'వాసవి వస్త్రాలయం' ను ప్రసిద్ధ టెలివిజన్ యాంకర్ సుమ కనకాల మరియు ప్రముఖ నటుడు బుల్లి రాజు తోపాటు మాతేటి దుర్గాం ప్రకాశ్, మాతేటి సునీత, మాతేటి సాయి కుమార్, మాతేటి ఉమా మహేశ్వరి (మేనేజింగ్ పార్ట్‌నర్లు) కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా మున్సిపల్ చైర్‌పర్సన్ జిందం కళా చక్రపాణి, మున్సిపల్ వైస్ చైర్మన్ దర్లా సందీప్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా యాజమాన్యం మాట్లాడుతూ.. నాణ్యమైన వస్త్రాలకు కొత్త చిరునామాగా 'వాసవి వస్త్రాలయం' నిలుస్తుంది అని గర్వంగా చెప్తునము "సిరిసిల్లలో వాసవి వస్త్రాలయాన్ని ప్రారంభించడం మాకు ఎంతో ఆనందంగా ఉంది. రాజన్న సిరిసిల్ల ప్రజలకు హోల్‌సేల్ ధరల్లో నాణ్యమైన వస్త్రాలను అందించడం మా లక్ష్యం. ముఖ్యంగా పెళ్లిళ్లు మరియు శుభకార్యాల కోసం తాజా కలెక్షన్లు, ఆకర్షణీయమైన ఆఫర్లు, ప్రత్యేక బ్రైడల్ పట్టుచీరల శ్రేణిని నిరంతరం అందిస్తాము" అని తెలిపారు.

## పదోవ వార్డు కౌన్సిలర్ దేప రమ్యకు ఘనంగా సన్మానం

**చౌటుప్పల్ ఫిబ్రవరి 25 వార్తా వేదిక సూర్య** చౌటుప్పల్ మున్సిపాలిటీ పట్టణంలో ఉన్న శ్రీరామ కూరగాయల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పురపాలిక పదో వార్డ్ కౌన్సిలర్ దెప రమ్య రాజు ని బుధవారం ఘనంగా సన్మానించారు ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో పదో వార్డు నుంచి గెలుపొందిన కౌన్సిలర్ దేప రమ్య రాజు ని ఘనంగా సన్మానించారు అనంతరం కౌన్సిలర్ రమ్య రాజు మాట్లాడుతూ శ్రీరామ కూరగాయల మార్కెట్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో శ్రీరామ కూరగాయల మార్కెట్ అధ్యక్షులు దేప రాజు గారు ఉపాధ్యక్షులు పిల్లలమర్రి జగదీష్ బొబ్బిళ్ళ కాళేశ్వర్ ప్రధాన కార్యదర్శి బాబు గారు కార్యదర్శి యాట రాజుగారు కోశాధికారి రషీద్ సాంస్కృతి కార్యదర్శి పాశం వెంకటేశం ప్రచార కార్యదర్శి కొడాలి దిలీప్ గౌరవ అధ్యక్షులు పిల్లలమర్రి యాదగిరి గుండ్ల శంకరయ్య నిమ్మల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా విక్రయించిన ఇద్దరు నిందితులు అరెస్టు

**జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**




**నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య )** ప్రభుత్వానికి చెందిన ధాన్యాన్ని అక్రమంగా విక్రయించి సుమారు రూ.43 కోట్ల మేర నష్టం కలిగించిన ప్రధాన నిందితులను నల్లగొండ పోలీసులు అరెస్టు చేశారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను జిల్లా ఎస్పీ నల్లగొండ లో వెల్లడించారు. తెలంగాణ స్టేట్ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ లిమిటెడ్ నల్గొండ జిల్లా మేనేజర్ ఫిర్యాదు మేరకు ఈ కేసును నమోదు చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ కేసును జిల్లా ఎస్పి ఆదేశాల మేరకు కె.శివరాం రెడ్డి, నల్గొండ ఎస్ డి పి ఓ, పర్యవేక్షణలో మూడు ప్రత్యేక బృందాలు విచారణ చేపట్టి, బుధవారం నల్గొండ మండలంలోని దోమలపల్లి గ్రామ శివారులో నల్గొండ కు చెందిన కందుకూరి మహేందర్, కందుకూరి పద్మ ను అదుపులోకి తీసుకున్నారు. 2022-23 రబీ సీజన్‌లో నిందితులు నల్గొండ జిల్లా, పరిసర ప్రాంతాలలోని ఆర్జాలబావి సుమాంజలి పార బాయిల్డ్ ప్రైవేట్ లిమిటెడ్,చిట్యాల లోని వరలక్ష్మి పారా బాయిల్డ్ మిల్, మునుగోడు లోని మనోహర ఆగ్రో ఫుడ్ ప్రొడక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ప్రభుత్వం తో కస్టమ్ మిల్లింగ్ ఒప్పందం కుదుర్చుకున్నారు. వీరిలో కందుకూరి మహేందర్ ప్రధాన పాత్రధారిగా వ్యవహరిస్తూ, ప్రభుత్వ ఏజెంట్/మర్చంట్‌గా రైతుల నుండి కనీస మద్దతు ధర (ఎం ఎస్ పి) కింద ఐ కె పి/పి ఎ సి ఎస్/డి ఎ ఓ/ ఎన్ డి సి ఎం ఎస్ /ఎఫ్పీఓ ల ద్వారా కొనుగోలు చేసిన ప్యాడీ కి సరిపడా బియ్యాన్ని ప్రభుత్వానికి అందించకుండా, కుట్రపూరితంగా ధాన్యాన్ని అక్రమంగా విక్రయించారు. ఈ మూడు రైస్ మిల్లుల ద్వారా మొత్తం 13,170.061 మెట్రిక్ టన్నుల ప్రభుత్వ ధాన్యాన్ని అక్రమంగా విక్రయించి సుమారు రూ.43 కోట్ల నష్టం కలిగించినట్లు విచారణలో వెల్లడైందని ఎస్పీ తెలిపారు. వీటిలో సుమాంజలి మిల్ -- సుమారు రూ.22 కోట్ల నష్టం, వరలక్ష్మి మిల్ -- సుమారు రూ.19.33 కోట్ల నష్టం, మనోహర మిల్ -- సుమారు రూ.1.47 కోట్ల నష్టం కలిగించారు. ఈ కేసులో నిందితులు నేరపూరిత నమ్మక ద్రోహానికి పాల్పడి ప్రభుత్వ ఖజానాకు గండి కొట్టినట్లు విచారణలో తెలప గా వీరిపై నల్గొండ రూరల్,చిట్యాల, మునుగోడు పోలీస్ స్టేషన్ లలో కేసులు నమోదు చేసి రిమాండు కి పంపారు. మాశెట్టి రాధా కృష్ణ, మేడమ్ కృష్ణమూర్తి, ఇడుకుళ్ళ దామోదర్,కందుకూరి రవి కుమార్, బూరుగు బాలకృష్ణ తదితరులు నిందితులు పరారీలో ఉన్నారని ఎస్పీ తెలిపారు. పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని అన్నారు. ఈ కేసును నల్లగొండ డిఎస్పీ శివరాం రెడ్డి పర్యవేక్షణలో దర్యాప్తులో పాల్గొన్న నల్గొండ టూ టౌన్ సి ఐ రాఘవరావు, నార్కట్‌పల్లి సీఐ నాగరాజు,నల్గొండ రూరల్ ఎస్. ఐ సైదాబాబు, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

## యూరియా, ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**



**చౌటుప్పల్ ఫిబ్రవరి 25 వార్తా వేదిక సూర్య** యూరియా, ఆన్లైన్ బుకింగ్ విధానాన్ని రద్దు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం గట్టుప్పలమండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చదువు రానటువంటి రైతులు ఆన్లైన్ బుకింగ్ విధానం ఏ రకంగా చేస్తారో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆలోచన చేయాలని ఆయన అన్నారు. యూరియా పంపిణీకి ఆన్లైన్ యాప్ ద్వారా నమోదు తప్పనిసరి చేయడంతో రైతులు స్మార్ట్ ఫోన్స్ లేవని బుకింగ్ చేసుకోలేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. స్మార్ట్ ఫోన్లు లేకపోవడం నెట్ సమస్యలు ఉండడం వల్ల నమోదు ప్రక్రియ కష్టంగా మారిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పాత విధానం ప్రకారం పాసుబుక్ ఆధారంగా రైతులకు యధావిధిగా యూరియా పంపిణీ చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం రైతుకు నష్టం కలిగించే మూడు నల్ల చట్టాలను ఉపసంహరించుకోవాలని, విద్యుత్ సంస్కరణల పేరుతో విద్యుత్ ను ప్రైవేటుకరించే విధానాన్ని, రాష్ట్ర ప్రభుత్వం లోని అధికారాలను కేంద్ర ప్రభుత్వం తన ఆధీనంలోకి తీసుకోవడాన్ని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. కార్మికులు సాధించుకున్న 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా విభజించడం సరైనది కాదు అని ఆయన అన్నారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్థానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన వికసిత్ భారత్- గ్యారెంటీ ఫర్ రోజ్ గార్ అండ్ అజీవిక మిషన్ గ్రామీణ బిల్లు, 2025 జి ఆర్‌ఎఎంజి ను రద్దు చేయాలని ఆయన అన్నారు.నిత్యవసర సరుకుల నియంత్రించే విధానాన్ని కేంద్ర ప్రభుత్వం చేతులెత్తేసిందన్ని, దీనివల్ల పెద్దపెద్ద కార్పొరేట్ కంపెనీలకు, బహుల జాతి ఎరువుల కంపెనీలకు కేంద్ర ప్రభుత్వ విధానాలు అనుకూలంగా ఉన్నాయని ఆయన అన్నారు. పేదల సంపదను పెద్దలకు దోచి పెట్టే విధంగా కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తుందని ఆయన అన్నారు. యూరియా ఆన్లైన్ విధానాన్ని తాత్కాలికంగా నిలిపివేసి రైతులకు ఇబ్బందులు లేకుండా యూరియా సరఫరా చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.వామపక్ష మేధావులు, విద్యావంతులు, కవులు, కళాకారులు, ప్రజా సంఘాల నాయకులు కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కట్ట నరసింహ, సిపిఎం పార్టీ జిల్లా నాయకులు చాపల మారయ్య, మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్, పగిళ్ల శ్రీనివాస్, ఖమ్మం రాములు, పెద్దగాని నరసింహ, టేకుమెట్ల కృష్ణ, రావుల నరసింహ, పడసబోయిన యాదగిరి, రైతు సంఘం నాయకులు ముసుకు బుచ్చిరెడ్డి, జి. విశ్వనాథ చారితదితరులు పాల్గొన్నారు.

## లీగల్ సర్వీస్ చర్యతో ఒడిస్సా వలస కూలీలకు విముక్తి

- ఆల్ ఇండియా సమతా సైనిక్ దళ్ ఫిర్యాదుతో తక్షణమే న్యాయ విచారణ
- న్యాయ విచారణ చేపట్టి ఒరిస్సా వలస కూలీలకు విముక్తి కల్పించిన న్యాయమూర్తి కే.అనిత ఎంఎల్ఎస్‌సి చైర్మన్



**దేవరకొండ, ఫిబ్రవరి 25(వార్త వేదిక సూర్య):** నల్గొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండల పరిధిలోని గొల్లపల్లి గ్రామం పరిధిలో ఎం ఆర్ ఇటుక బట్టీల కంపెనీలలో ఒడిస్సా రాష్ట్రానికి చెందిన 109 వలస కూలీలు పని చేస్తున్నారు, వలస కూలీలు నిత్యం ఇబ్బందులకు గురవుతూ మైనరు పిల్లలు మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నతరుణంలో ఇటికబట్టి సిబ్బంది వారిని హింసిస్తూ కఠిన ఇబ్బందులకు గురి చేస్తున్న ఒక కుటుంబం అక్కడనుండి తప్పించుకొని చిన్నపిల్లలతో నడుచుకుంటూ. కురంపల్లి వారాల పెదరామచంద్రశీ. పొలం మీదుగా వెళుతుండగా ఎవరు మీరు ఎక్కడ వెళుతున్నారని అడిగి సమస్యను తెలుసుకుని వారిని చేర తీసుకొని భోజనం ఏర్పాటు చేసి వారికి కట్టుకోవడానికి వస్త్రాలు ఇచ్చి తనంతరం ఆల్ ఇండియా సమత సైనిక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా.బుర్రి వెంకన్నకి సమాచారం ఇవ్వగా ఆయన తక్షణమే నియోజకవర్గ కన్వీనర్ జిల్లా రాములుతో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని వారి సమస్యలను అడిగి తెలుసుకొని అనంతరం నల్గొండ సఖి టీం వారికి అప్పజెప్పి చింతపల్లి పోలీస్ స్టేషన్లో విషయం తెలియపరచి మరుసటి రోజు వలస కూలీల సమస్యలను.దేవరకొండ సీనియర్ సివిల్ కోర్టు న్యాయమూర్తి కె.అనిత కి ఫిర్యాదు చేయగా తక్షణమే ఆమె ఘటన స్థలానికి చేరుకొని వలస కూలీలను చిన్నారి పిల్లలను దగ్గరికి తీసుకొని వారి సాధకబాధ కాలను అడిగి తెలుసుకొని. అక్కడ శ్రమదోపిడి చిన్నారులచే వెట్టిచాకిరి చేయిస్తున్నారని పూర్తి ఆధారాలు సేకరించి తనంతరం వారు వారికి విముక్తి లభించేలా వారిని వారి సొంత రాష్ట్రానికి తరలిం చారు. ఈ విషయం పైన తక్షణమే స్పందించి వారికి విముక్తి కలిగించిన దేవరకొండ న్యాయస్థానానికి దేవరకొండ ఆర్డిఓ పోలీస్ అధికారులకు సంబంధిత అధికారులు అందరికీ ఆల్ ఇండియా సమత సైనిక్ దళ్ రాష్ట్ర కమిటీ పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు వారికి ధన్యవాదాలు తెలిపారు.

## యూరియా యాప్ రద్దు చేయాలి

**రైతాంగానికి సరిపడా యూరియా అందుబాటులో ఉంచాలి**

**రైతులతో కలిసి సిపిఎం ధర్నా**



**నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య)** యూరియా కొరత తీవ్రంగా ఉన్నదని, యూరియా దొరకక రైతులు ఇబ్బందులు పడుతున్నారని, యూరియా యాప్ ను ఎత్తివేసి రైతులకు సరిపడా యూరియా అందించాలని సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం డిమాండ్ చేశారు. బుధవారం పానగల్లు పిఎసిఎస్ గోదాం ముందు రైతులతో కలిసి సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యూరియా పంపిణీ పై సరైన ప్రణాళిక లేకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.పొలాలు పొట్టదశలో ఉన్నాయని, ఈ సమయంలో వ్యవసాయానికి యూరియా ఎంతో అవసరం అన్నారు. యూరియా కోసం రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, చాలామంది అవగాహన లేని రైతులు యాప్ ద్వారా యూరియా కొనుగోలు చేయలేని పరిస్థితులు ఉన్నాయన్నారు. యాప్ ద్వారా యూరియా కోసం సబ్మిట్ టచ్ చేయగానే యూరియా స్టాక్ లేనట్లు వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని వివరించారు. సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు యూరియా కొనుగోలు కోసం యాప్ ప్రక్రియను వెంటనే ఎత్తివేయాలన్నారు. రైతులకు కావాల్సిన యూరియాను అందుబాటులో ఉంచాలని కోరారు. యాప్ ద్వారా వస్తున్న ఓటీపీ నెంబరు చెప్పడం ద్వారా సైబర్ నేరాలు పెరిగే ప్రమాదం ఉందని అన్నారు ప్రభుత్వం వెంటనే యూరియా యాప్ రద్దుచేసి రైతాంగానికి సరి పడ అన్ని షాపులలో నిల్వ ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. రోజు వందలమంది రైతులు పనులు వదులుకొని యూరియా కోసం ఎదురుచూస్తున్నారని నిమిషంలో స్టాక్ అయిపోయినట్టుగా చూపిస్తుందని అన్నారు విడతల వారీగా ఇవ్వడం ద్వారా యూరియా వేసిన పంట పెరిగి వేయని పంట ఎదగకపోవడం వలన దిగుబడి తగ్గి రైతు ఇబ్బంది పడే పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు యాప్ రద్దుచేసి పంటకు అనుగుణంగా అన్ని షాపులలో యూరియా అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, పట్టణ కమిటీ సభ్యులు అవుట రవీందర్, మైల యాదయ్య, ఆకిటి లింగమ్మ ,పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి, అద్దంకి నరసింహ, గుండాల నరేష్, కన్నెకంటి సత్యనారాయణ, రైతు సంఘం పట్టణ అధ్యక్షుడు ఊట్కూరి మధుసూదన్ రెడ్డి సిపిఎం మరియు రైతు సంఘాల నాయకులు సింగం రాములు ఆదిరెడ్డి రుద్రాక్ష యాదయ్య, నకరికంటి జానయ్య, అవుల అనురాధ, కనుకుంట్ల ఉమారాణి, రుద్రాక్షి రామచంద్రు, సోములు తదితరులు పాల్గొన్నారు.




## డబల్ బెడ్ రూమ్ చుట్టూ కంప చెట్లు తొలగింపు



**దేవరకొండ ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య ):** కొండమల్లేపల్లి డబల్ బెడ్ రూమ్ చుట్టూ కంపచెట్లు చెత్తచెదారం ఉండడంతో పాములు జనసంచారంలోకి వస్తున్నాయి. దీనితో డబల్ బెడ్ రూమ్ లో ఉన్న వాళ్ళు భయాందోళనలకు గురవుతున్నారు. ఈ విషయం 13వ వార్డు మెంబర్ పర్వతం కొండల్ కొండమల్లేపల్లి సర్పంచ్ పసునూరి యుగంధర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా బుధవారం రోజు వాటిని జెసిబి సాయంతో తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కప్పర నరేష్, బూతురాజు సైదులు, పర్వతం నరేష్, చిరంబాబు, తదితరులు పాల్గొన్నారు.

## గన్ పెళ్లి గ్రామంలో అగ్ని ప్రమాదం గుడిసె పూర్తి దగ్ధం





**దేవరకొండ ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య):** నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గంలోని గుడిపల్లి మండలం పరిధిలోని గనిపెల్లి గ్రామంలో అగ్ని ప్రమాదం జరిగినది. షార్ట్ సర్క్యూట్ కారణంగా గుడిసె పూర్తిగా దగ్ధం. దాదాపుగా రూ.10 లక్షల నగదు మరియు బంగారం కాలిపో యినట్టు యజమాని భిక్షం తెలిపారు. రోజువారీగా బిందెలు, సర్వలు అమ్ముకుంటూ జీవనం సాగించే చిన్న వ్యాపారి ఈ ప్రమాదంతో తీవ్ర నష్టాన్ని చవిచూశారు. గ్రామస్తులు ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ ప్రభుత్వం తక్షణ వారికి సహాయం అందించాలని డిమాండ్ చేస్తున్నారు.



కొండమల్లేపల్లి మండలం చింతకుంట్ల గ్రామపంచాయతీ పరిధిలో ఇడుకోజు పుష్పలత పురుషోత్తమా చారి కుమార్తె లలిత వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన కొండమల్లేపల్లి ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు ఎదుల్ల ఎల్లయ్య మాదిగ మరియు కొర్రోని తండా మాజీ సర్పంచ్ రాము నాయక్, కొర్ర రవి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.
-దేవరకొండ ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య)

# సురక్షిత ప్రయాణం.. సంతోషకర గమ్యం

- రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్
- అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా రోడ్డు భద్రతపై అవగాహన, డ్రైవర్లకు ఉచిత కంటి వైద్య శిబిరం





**నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య)**

రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించేందుకు తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "అరైవ్ అలైవ్" కార్యక్రమంలో భాగంగా బుధవారం మాడుగులపల్లి పోలీస్ స్టేషన్ పరి ధిలో విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో భాగంగా మాడుగుల పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో డ్రైవర్లకు ప్రత్యేకంగా ఉచిత నేత్ర పరీక్షలు నిర్వహించారు. వాహనం నడిపే సమయంలో కంటి చూపు స్పష్టంగా ఉండటం అత్యంత ముఖ్యమని దృష్టిలో ఉంచుకొని ఈ వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరంలో నిపుణులైన నేత్ర వైద్యులు డ్రైవర్ల కంటి చూపును పరీక్షించారు. దూరం మరియు సమీప చూపు (విజన్ టెస్ట్), కలర్ విజన్ పరీక్ష, కంటి ఒత్తిడి (ఐ ప్రెజర్) పరీక్షలు నిర్వహించారు. రాత్రి సమయంలో వాహనం నడిపే డ్రైవర్లకు ప్రత్యేకంగా నైట్ విజన్ సమస్యల పై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ.. "డ్రైవర్‌కు కంటి చూపు సరిగా లేకపోతే అది ప్రమాదాలకు ప్రధాన కారణం అవుతుంది. ప్రతి డ్రైవర్ నిర్దిష్ట కాల వ్యవధిలో ఒకసారి అయినా కంటి పరీక్ష చేయించుకోవాలని అన్నారు. ఇది తన భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడే చర్య" అని పేర్కొన్నారు. ఈ ఉచిత నేత్ర పరీక్షల శిబిరానికి భారీ సంఖ్యలో ఆటో, లారీ, ట్రాక్టర్, ఇతర వాహనదారులు హాజరై పరీక్షలు చేయించుకున్నారు. రోడ్డు భద్రతలో భాగంగా భవిష్యత్తులో కూడా ఇలాంటి ఆరోగ్య శిబిరాలను నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే రోడ్డు ప్రమాదాలు నివారణ గురించి మాట్లాడుతూ ముఖ్యంగా రోడ్డు భద్రత నియమాలను పైన అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం లేకపోవడం వంటి కారణాల వల్ల జరుగుతున్నాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని ఆయన పేర్కొన్నారు. డ్రైవర్లు ప్రయాణానికి ముందు వాహనాల సాంకేతిక పరిస్థితిని తనిఖీ చేయాలని, అలసటతో లేదా నిద్రమత్తులో వాహనం నడపవద్దని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ ధరించాలి అని స్పష్టం చేశారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. అలాగే రోడ్డు ప్రమాదంలో ప్రమాదానికి గురైన వ్యక్తులను ప్రాథమిక చికిత్స నిమిత్తం తీసుకోవాల్సిన జాగ్రత్తలు డాక్టర్లు ద్వారా సీపీఆర్ పైన అవగాహనా కల్పించారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని,రోడ్డు వెంట ఉన్న ప్రతి గ్రామంలో రోడ్డు సేఫ్టీ కమిటీలు ఏర్పాటు చేసి వారి సూచనలు సలహాల మేరకు రోడ్డు ప్రమాదాలు నివారణకు కృషి చేస్తున్నామని,"సురక్షిత ప్రయాణం -సంతోషకర గమ్యం" అనే లక్ష్యంతో అందరూ కలిసి పనిచేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు. అనంతరం రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడుపుతూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తానని ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు,ఎస్బి సీఐ రాము,మిర్యాలగూడ రూరల్ సీఐ పిఎన్డి ప్రసాద్, మాడుగులపల్లి ఎస్సై కృష్ణ, డిటిఆర్బి రిటైర్ సీఐ అంజయ్య,ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది, మండల ఏంపిడిఓ, ఏంఆర్ఓ,వైద్య బృందం, స్థానిక ప్రజా ప్రతినిధులు, ప్రజలు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయి పోలీస్ క్రీడల్లో సత్తా చాటిన రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీసులు

### అభినందించిన డీసీపీ రాహుల్ హెగ్డే ఐపీఎస్

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య) :**

సైబరాబాద్ వేదికగా ఇటీవల అత్యంత ఉత్సాహంగా జరిగిన 4వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ - 2026లో రాజేంద్రనగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బంది తమ క్రీడా నైపుణ్యంతో సత్తా చాటారు. ఫిబ్రవరి 18 నుండి 21 వరకు జరిగిన ఈ పోటీల్లో రాజేంద్రనగర్ విభాగానికి చెందిన ఇద్దరు పోలీసులు పతకాల పంట పండించారు. హెడ్ కానిస్టేబుల్ జటవత్ అశోక్ (హెచ్ సి 3685) వుషు పెన్కాక్ సిలాట్ విభాగాల్లో అద్భుత ప్రదర్శన కనబరిచి రెండు బంగారు పతకాలు, రెండు కాంస్య పతకాలు సాధించారు. కానిస్టేబుల్ మూడవత్ అనిల్ ( ఎ ఆర్ పి సి 12378): టైక్వాండో, వుషు, పెన్కాక్ సిలాట్ విభాగాల్లో పోటీపడి రెండు స్వర్ణ పతకాలు, ఒక రజతం, ఒక కాంస్య పతకం గెలుచుకున్నారు. విధి నిర్వహణలో నిమగ్నమై ఉంటూనే, క్రీడల్లో ఇంతటి ప్రతిభ కనబరిచిన వీరిద్దరిని రాజేంద్రనగర్ ట్రాఫిక్ డీసీపీ రాహుల్ హెగ్డే ఐ.పి.ఎస్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యాలయంలో వారిని కలిసి, పతక విజేతలను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.





## జాగ్రత్త.. మీరు తాగే టీలో 'కొబ్బరి పీచు'!

- హైదరాబాద్‌లో భారీ కల్తీ టీ రాకెట్ గుట్టురట్టు
- కోకోపీట్‌కు రంగులు అద్ది టీ పొడిగా విక్రయం
- టాస్క్ ఫోర్స్ దాడుల్లో నిందితుడి అరెస్ట్
  120 కేజీల కల్తీ టీ పొడి, ప్రమాదకర రంగులు స్వాధీనం


**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య) :**

మీరు ఉదయాన్నే హుషారు కోసం తాగే టీ కప్పులో 'మృత్యువు' దాగి ఉందా? టీ బంకుల వద్ద రంగురంగులుగా కనిపిస్తూ ఊరించే టీ.. మీ ఆరోగ్యాన్ని గుల్ల చేస్తోందా? అంటే అవుననే అంటున్నాయి నగర పోలీసులు బయటపెట్టిన తాజా వాస్తవాలు. లాభార్జనే ధ్యేయంగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఒక భారీ కల్తీ టీ తయారీ కేంద్రాన్ని హైదరాబాద్ టాస్క్ ఫోర్స్ పోలీసులు బుధవారం బట్టబయలు చేశారు. సనత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో కమిషనర్స్ టాస్క్ ఫోర్స్ (వెస్ట్ జోన్) బృందం నిర్వహించిన మెరుపు దాడుల్లో రాజస్థాన్‌కు చెందిన జగన్నాథ్ బిష్ణోయ్ (33) అనే వ్యక్తి పట్టుబడ్డాడు. నిందితుడు అనుసరిస్తున్న తయారీ విధానం చూసి పోలీసులే విస్తుపోయారు. మొక్కల పెంపకానికి వాడే కోకోపీట్ (కొబ్బరి పీచు పొడి) ను ప్రధాన ముడిసరుకుగా వాడుతూ, దానికి బెల్లం నీరు కలిపి ఆరబెడుతున్నాడు. ఆపై టీ రంగు రావడం కోసం 'సన్‌సెట్ యెల్లో', 'టార్ట్రజైన్ ఆరెంజ్' వంటి నిషేధిత సింథటిక్ రంగులను జోడించి నకిలీ టీ పొడిని తయారు చేస్తున్నాడు.తక్కువ నాణ్యత కలిగిన టీ డస్ట్, గ్రాన్యూల్స్‌లో ఈ రంగు కలిపిన కోకోపీట్‌ను భారీగా మిక్స్ చేసి, అసలైన టీ పొడిగా నమ్మిస్తూ నగరంలోని వందలాది టీ బండ్లకు, చిన్నపాటి డీలర్లకు సరఫరా చేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ కల్తీ టీ తాగడం వల్ల కిడ్నీలు, కాలేయం దెబ్బతినే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. భారీగా సామాగ్రి స్వాధీనం నిందితుడి నివాసంపై దాడి చేసిన పోలీసులు 120 కేజీల కల్తీ టీ పొడి, 138 కేజీల కోకోపీట్ మిశ్రమం, 30 కేజీల సహజ టీ పొడి, భారీగా సింథటిక్ రంగులు, ప్యాకింగ్ మిషన్లను స్వాధీనం చేసుకున్నారు. తక్కువ ధరకే వస్తుంది కదా అని టీ బండ్ల వద్ద తాగే ముందు ప్రజలు ఒక్కసారి ఆలోచించాలి. గుర్తింపు పొందిన విక్రేతల వద్దే వస్తువులను కొనుగోలు చేయాలి. ఆహార పదార్థాల నాణ్యతపై అనుమానం కలిగితే వెంటనే డయల్ 100 లేదా ఫుడ్ సేఫ్టీ అధికారులకు సమాచారం ఇవ్వాలని పోలీసులు సూచించారు.

## వీధి వ్యాపారుల హక్కుల కోసం 'ది సిటిజన్స్ కౌన్సిల్' పోరాటం

### తక్షణమే 2014 చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 25 ( వార్త వేదిక సూర్య ) :**



సమాజంలో అధికారం, వనరుల కోసం జరిగే పోరాటంలో ప్రజలను వ్యవస్థీకృతం చేస్తూ, సామాజిక రాజకీయ సంబంధాల నిర్వహణే ధ్యేయంగా 'ది సిటిజన్స్ కౌన్సిల్' ఆవిర్భవించిందని సంస్థ ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు స్పష్టం చేశారు. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని వీధి వ్యాపారుల సమస్యలు, మున్సిపల్ అధికారుల తీరుపై ఆయన ఘాటుగా స్పందించారు. వీధి విక్రేతల జీవనోపాధి రక్షణ మరియు నియంత్రణ చట్టం 2014' ప్రకారం.. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా, వ్యాపారు లందరూ ఒకే చోట వ్యాపారం చేసుకునేలా ఆధునిక ఇంటిగ్రేటెడ్ మార్కెట్ వ్యవస్థను కల్పించాలని మున్సిపల్ అధికారులను డిమాండ్ చేశారు. మార్కెట్ సౌకర్యం కల్పించే వరకు వీధి వ్యాపారులపై దౌర్జన్యకర పద్ధతులు మానుకోవాలని, అదే సమయంలో వ్యాపారులు కూడా వాహనదారులకు, బాటసారులకు ఇబ్బంది కలగకుండా వ్యవహరించాలని సూచించారు. 2019 నుండి 2025 వరకు చట్టవిరుద్ధంగా 'తాయి బజార్' పేరిట టెండర్లు వేసి, అధికారులతో కుమ్మక్కై వసూళ్లకు పాల్పడిన దళారులు నేడు సంస్థపై బురద చల్లడం హాస్యాస్పదమని లక్ష్మణ్ రావు మండిపడ్డారు. చిరు వ్యాపారుల జీవితాలను వీధుల పాలు చేస్తున్న ఇలాంటి శక్తుల మాటలను స్థానిక నివాసితులు నమ్మరని ఆయన ధీమా వ్యక్తం చేశారు. నగర ఆర్థిక వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న వీధి వ్యాపారులకు సామాజిక, ఆర్థిక రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొంటూ ఈ క్రింది డిమాండ్లను అధికారుల ముందుంచారు: వెంటనే టౌన్ వెండింగ్ కమిటీలను (టీవీసీ) ఏర్పాటు చేయాలి. చట్టబద్ధమైన వెండింగ్ జోన్లను గుర్తించాలి. సమగ్ర సర్వే నిర్వహించి, అర్హులైన వ్యాపారులకు గుర్తింపు కార్డులు మరియు సర్టిఫికెట్లు జారీ చేయాలి. చిరు వ్యాపారుల హక్కుల కోసం, మణికొండ అభివృద్ధి కోసం 'ది సిటిజన్స్ కౌన్సిల్' ఎల్లప్పుడూ ముందుం టుందని ఈ సందర్భంగా ప్రకటించారు.

## తీదేడు గ్రామ శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి జాతర వాల్ పోస్టర్ల ఆవిష్కరణ

### నూతన దక్షిణ మండప నిర్మాణానికి శంకుస్థాపన

### ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి తీదేడు గ్రామ సర్పంచ్



**దేవరకొండ ఫిబ్రవరి 25(వార్త వేదిక సూర్య):**

ప్రతి ఒక్కరు శ్రీ శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులు పొందాలని తీదేడు గ్రామ సర్పంచ్ ఉలుపాల స్వప్న శేఖర్ రెడ్డి,గ్రామ పాలక వర్గం, గ్రామ ప్రజలు అన్నారు చింతపల్లి మండలం తీదేడు గ్రామంలోని శ్రీ శ్రీ భవానీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల(జాతర) సందర్భంగా వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు.శ్రీ రామలింగేశ్వర స్వామి గుట్ట అభివృద్ధి కోసం దేవాలయం వద్ద దక్షిణ మండపం (హాల్) శంకుస్థాపన చేశారు.అనంతరం మాట్లాడుతూ వార్షిక బ్రహ్మోత్సవాలను భక్తి శ్రద్ధలతో వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు.బ్రహ్మోత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు,హోమాలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు, వాహన సేవలు,అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వివరించారు. వాల్ పోస్టర్‌లో బ్రహ్మోత్సవాల తేదీలు,కార్యక్రమాల వివరాలు,ప్రత్యేక సేవల సమయాలు పొందుపరిచమని తెలిపారు.భక్తులందరు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీర్వాదాలు పొంది శ్రీ భవానీ రామలింగేశ్వర బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఇడబోయిన వెంకటయ్య యాదవ్, ఆలయ అర్చకులు సురభి సత్యనారాయణ శర్మ సోదరులు,మాజీ సర్పంచ్ కాయితి జితేందర్ రెడ్డి,మాజీ ఉప సర్పంచ్లు ధరణిపతి రమణారావు,ఉలుపాల శేఖర్ రెడ్డి, సోనగంటి గొవర్ధనాచారి, పి.ఏ.సి.యస్ మాజీ డైరెక్టర్ తిరుమణి పాపయ్య,గ్రామ పెద్దలు మద్రు రామారావు, మోర కిరణ్,అంకం అంజూర,కొర్వి రాధాకృష్ణ, తిరుమణి వెంకటయ్య, జూలూరి శ్రీధర్,మద్రు శ్రీనివాసరావు,కాయితి బచ్చిరెడ్డి, మద్రు సురెందర్ రావు,జెల్ల వెంకటేశ్వర్లు, రాశిక పాండయ్య, నేలపట్ల మురళి, వీరమల్ల వెంకటయ్య, సిమర్ల శ్రీను యాదవ్, బొడ్డు యాదగిరి, రెడ్డి పరమేష్, ఇడమోని శ్రీను యాదవ్, ఉడుత శంకరయ్య, సివర్ల శంకర్, మెరిక శంకరయ్య, చింత కుంట్ల రాకేష్, వలమోని వెంకటయ్య, బొడ్డు సంతోష్, రాశిక శిరీష్, మెండె మల్లయ్య, సందె శంకర్, పంబాల చెన్నయ్య, సందె బిక్షం, కొన్రెడ్డి రాజు, తదితరులు పాల్గొన్నారు.





## నల్గొండ యువతకు ఉపాధి కల్పించాలి

### డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్




**నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య )**

భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో నల్గొండ పట్టణంలోని ఐటి టవర్ వద్ద యువతకు ఉపాధి కల్పించాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు మల్లం మహేష్ మాట్లాడుతూ.. గత ప్రభుత్వం ఎన్నికల ముందు నల్గొండ యువతకు ఉపాధి కల్పించడానికి ఐటి టవర్ నిర్మిస్తున్నామని ప్రకటించి జాబు మేళ నిర్వహించింది, అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది కానీ ఐటి టవర్ ని పెట్టుబడులు ఆహ్వానించి యువతకు ఉపాధి కల్పించడంలో విఫలమైంది, 100 కోట్లు పెట్టి ఐటీ టవర్ నిర్మించి హైదరాబాద్ బెంగళూరు ఇతర ప్రాంతాలకు మన జిల్లా వాసులు వెల్లవసరం లేదు ఇక్కడే ఉపాధి లభిస్తుందని హామీ ఇచ్చారు కానీ ఎన్నికల అనంతరం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐటి టవర్లను పూర్తిగా పక్కకు పెట్టారు. స్కిల్ యూనివర్సల్ ఐటీసీ సెంటర్ల యువతకు నైపుణ్యం కల్పించే ఉద్యోగాలు కల్పిస్తామని మళ్లీ కోట్లు పెట్టి బిల్డింగులు నిర్మించారు. ప్రస్తుతం ఉన్న ఐటీ టవర్ ని వినియోగించుకొని యువతకు స్కిల్స్ నైపుణ్యం అందించి ఐటి శాఖ ద్వారా కంపెనీలను పెట్టుబడులకు ఆహ్వానించి జిల్లా యువతకు ఉపాధి కల్పించాలి. ఐటీ టవర్ గత ప్రభుత్వం ఏర్పాటు చేసింది మాకు సంబంధం లేదు అన్నట్టుగా ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరించడం సరికాదు. జిల్లా మంత్రి గతంలో ఐటీ శాఖ మంత్రిగా పని చేసినారు కావున మంత్రి, ముఖ్యమంత్రి వెంటనే స్పందించి జిల్లాలో యువతకు ఉపాధి కల్పించాలి. ఐటీ టవర్ అనేది ఉత్సవ విగ్రహంగా, సోషల్ మీడియాలో రిల్స్ కోసం అన్నట్టుగా మారింది. నల్గొండ జిల్లా అభివృద్ధి కావాలంటే తక్షణం పెట్టుబడుల ను ఆహ్వానించి ఉపాధి కల్పించాలి. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మం పాటి శంకర్, డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు గుండాల నరేష్, నాయకులు సైఫ్,కిరణ్,రియాజ్, కుమార్, తరుణ్,కార్తీక్,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలను నిర్వసితులను చేసే ఆలోచనను కాంగ్రెస్ ప్రభుత్వం మానుకోవాలి

### పేదలకు అండగా నిలబడితే అరెస్టులు చేస్తారా ?

**నల్లగొండ బ్యూరో, ఫిబ్రవరి 25 (వార్తా వేదిక సూర్య )**

ఖమ్మం నగరం శివారు ప్రాంతంలో కలెక్టరేట్ కు దగ్గర లోని వెలుగుమట్ల లో దశాబ్దాల కాలంగా నిరుపేదలు నివాసముంటున్న ఇండ్లను అక్రమంగా పట్టపగలు ముగ్గురు మంత్రుల కనుసన్ను ల్లో కూల్చివేతను తెలంగాణ సమాజం ఖండించాలని సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి సాగర్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలన, ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చి విధ్వంసకర విధానాలు అనుసరిస్తున్నదని అన్నారు. ఏడవ గ్యారంటీ ప్రజాస్వామ్య పాలన పునరుద్దరణ అంటూనే నిరుపేదల హక్కులను, జీవించే స్వేచ్ఛను హరిస్తున్నదని ఇద్దేవా చేశారు. సొంత గూడు లేని వందలాది మంది వెలుగుమట్లలో గుడిసెలు వేసుకొని జీవిస్తుంటే ఎలాంటి హెచ్చరికలు లేకుండా, కనీసం పునరావాసం కల్పించ కుండా నిరంకుశంగా పోలీస్ బలగాలను మొహరించి బలవంతంగా బుల్డోజర్లతో నెలమట్టం చేయడం అప్రజాస్వామిక చర్య అని అన్నారు. ఇండ్లు కోల్పోయిన నిర్వసితుల పరామర్శించి వారి పక్షాన నిలబడి ప్రశ్నించిన సీపిఐ (యం-యల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధుతో పాటు జిల్లా నాయకత్వాన్ని, జర్నలిస్ట్ లను పోలీసుల అక్రమ అరెస్టులు చేసి నిర్బంధించడంను అన్ని వర్గాల ప్రజలు ఖండించాలన్నారు. ఖమ్మం శివారు వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలో 10 సంవత్సరాలుగా నివాసం ఏర్పాటు చేసుకుని జీవిస్తున్న పేదల గుడిసెలను ప్రభుత్వం కూల్చడంపై పునరాలోచించి ఆస్థానంలో పక్కా ఇండ్లు నిర్మించి నిర్వాసితులను ఆదుకోవాలన్నారు. లేని పక్షంలో కాంగ్రెస్ ప్రభుత్వానికి భవిష్యత్ లో ప్రజలే బుద్ధి చెప్పుతారని అన్నారు.

## చిన్నారి ప్రాణం పోతే చలనం లేదా? హంతక ముఠాను కాపాడుతున్నది ఎవరు?

### కుమ్మెర సర్పంచ్‌ను బర్తరఫ్ చేయాలి..

### నిందితులపై హత్య కేసు నమోదు చేయాలి


### సీపీఎం ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ బుద్వేల్ వద్ద భారీ రాస్తారోకో



**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య):**

నాగర్ కర్నూల్ జిల్లా, తాడూరు మండలం కుమ్మెర గ్రామంలో అధికార పార్టీ అండతో భూస్వామ్య దొరలు చేసిన దాడిలో పసిబిడ్డ ప్రాణం పోయి వారం రోజులు గడుస్తున్నా, ప్రభుత్వం మొద్దునిద్ర పోతోందని సీపీఎం రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు జాజాల రుద్ర కుమార్ నిప్పులు చెరిగారు. రాజేంద్రనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుద్వేల్ ఫిల్టర్ బెడ్ వద్ద జరిగిన రాస్తారోకోలో ప్రభుత్వ నిర్లక్ష్యానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. జాతరలో సామాన్య రజక, దళిత కుటుంబాలపై పడి విచక్షణారహితంగా దాడి చేయడమే కాకుండా, చంటి పిల్లను పొట్టనబెట్టుకున్న శ్రీనివాస్‌రెడ్డి, మధురెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, సతీష్‌రెడ్డిలు అసలు మనుషులేనా? అని ప్రశ్నించారు. ఇంతటి ఘోరం జరిగినా వారిని అరెస్ట్ చేయకుండా పోలీసులు ఎవరికి ఊడిగం చేస్తున్నారని మండిపడ్డారు. బాధితులకు న్యాయం చేయాల్సింది పోయి, నిందితులు ఇచ్చిన ఫిర్యాదుతో దళిత కుటుం బాలపైనే రివర్స్ కేసులు బనాయించడం పోలీసుల దిగజారుడుతనానికి పరాకాష్ట. చట్టం చుట్టంలా మారిందా? అని నిలదీశారు. గ్రామంలో శాంతిభద్రతలను కాపాడడంలో విఫలమవడమే కాకుండా, నిందితులకు కొమ్ముకాస్తున్న కుమ్మెర సర్పంచ్‌ను వెంటనే పదవి నుండి తొలగించి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ ముసుగులో నేరస్తులను కాపాడాలని చూస్తే తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు. చంటి బిడ్డ హత్యకు కారణమైన వారిపై హత్యానేరం (సెక్షన్ 302) నమోదు చేయకపోతే, ఈ ఉద్యమం ఇక్కడితో ఆగదు.. రాష్ట్రవ్యాప్తంగా అగ్నిజ్వాలలా వ్యాపిస్తుందన్నారు.ఈ నిరసనలో సీపీఎం నేతలు బచ్చలకూర స్వామి, కే వి పి ఎస్ నాయకులు ఎన్. జంగన్న, పార్వతి, కవిత, నాగరాజు, ఈశ్వర్, శ్యాంసుందర్, నోకియా నాయక్, నర్సింగ్ రావు, వెంకటేష్, నాగయ్య, మొగిలి కృష్ణ, మన్నెం, చంద్రశేఖర్, కపిట రాజు, వీరపోగు స్వామి తదితరులు పాల్గొని ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేశారు.

## ఆర్డీఓ సాయిరాంను కలిసిన మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్



**సికింద్రాబాద్, ఫిబ్రవరి 25(వార్త వేదిక సూర్య)**

సికింద్రాబాద్ ఏంఆర్ఓ ఆఫీస్ లో ఆర్డీఓ సాయిరాం ను బుధవారం మోండా మార్కెట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం 4 సంవత్సరాల నుండి పెండింగ్‌లో ఉన్న మారేడ్‌పల్లి 2దీఎఖ లబ్ధిదారుల జాబితాపై చర్చించారు. దీనికి ఆర్డీఓ సాయిరాం సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడి వీలైనంత త్వరగా ప్రతి ఒక్క నిరుపేదల లబ్ధిదారులకు 2దీఎఖ ఇళ్ళు నిర్మాణ చేపడతానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు.

## దళిత చిన్నారి అత్య కారకులైన అగ్రవర్ణాల కులస్తులపై కఠినమైన చర్య తీసుకోవాలి

### కెవిపిఎస్ నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు

### పెరిక విజయ్ కుమార్ డిమాండ్




**దేవరకొండ ఫిబ్రవరి 25(వార్తా వేదిక సూర్య):**

నల్గొండ జిల్లా ఉమ్మడి పీఏ పల్లి మండలం అంగడిపేట ఎక్స్ రోడ్డు వద్ద బుధవారం నాడు . కులం దుర అహంకారంతో నే చిన్నారిని హత్య చేశారని హత్యకు కారకులైన దోషులను కఠినంగా శిక్షించాలని కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు పెరిక విజయ్ కుమార్ డిమాండ్ చేశారు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నాగర్కర్నూలు జిల్లా కుమ్మెర గ్రామంలో జరుగుతున్న మల్లన్న జాతరలో దైవదర్శనం కోసం తన కూతురు తల్లితో కలిసి వెళితే అదే గ్రామానికి చెందిన పెత్తందారి శ్రీనివాస్ రెడ్డి కులం పేరుతో దూషిస్తూ చిత్రహింసలకు గురిచేస్తూ రెండేళ్ల చిన్నారిని కాలితో తన్ని హత్య చేసిన తీరుపై ప్రభుత్వం స్పందించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు కీర్తన ఆమె కూతురుతో కలిసి శ్రీనివాస్ రెడ్డి కాళ్లపై పడ్డా కూడా కనికరికరం జాలి లేని అహంకార వాదిని ప్రభుత్వం కఠినంగా శిక్షించి న్యాయం చేయాలన్నారు దళితురాలైన ఆమె చాకలి కులస్తుదని వివాహం చేసుకొని దర్శనం కోసం వెళితే త్రీవ పదజాలతో మనసు నొప్పిచ్చిన శ్రీనివాస్ రెడ్డి లాంటి వల్లే సమాజం బస్తుపడుతుందన్నారు ప్రజాస్వామ్య దేశంలో ఉండి సమాంతర ఆలోచనలతో ఉండాల్సిన ప్రజలే కులాల పేరుతో నేటికీ చిల్లర వదనం కావడం గోరమన్నారు సీఎం సొంత జిల్లాలో కులహంకారా వ్యక్తులను ప్రోత్సహిస్తే లౌకిక ప్రజాస్వామ దేశానికి కూడా విలువలు లేకుండా పోతున్నాయి ఆయన అన్నారు.

యాదాద్రి భువనగిరి **వార్త వేదిక సూర్య** || హైదరాబాద్ గురువారం ||
సంపుటి : 1 సంచిక : 271 ఫిబ్రవరి 26, 2026

## జీహెచ్ఎంసీ

# నిర్లక్ష్యం



• రాజేంద్రనగర్ విజ్ఞాన్ కాలేజీ పరీక్షా కేంద్రం వద్ద మురుగునీరు, చెత్తాచెదారం

మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య):

హైదరాబాద్ నగరాన్ని విశ్వనగరంగా మారుస్తామని, పారిశుద్ధ్యంపై ప్రత్యేక కార్యక్రమాల చేపడు తున్నామని జీహెచ్ఎంసీ అధికారుల చేస్తున్న ప్రకటనల వలం కాగితాల పరిమితమవు తున్నాయి. రాజేంద్రనగర్ డివిజన్ హైదర్‌గూడలోని విజ్ఞాన్ కాలేజీ ఇంటర్మీడియట్ పరీక్షా ంద్రం వద్ద నెలకొన్న అపరిశుభ్ర పరిస్థితి అధికారుల పనితీరుకు అద్దం పడుతోంది. పరీక్షా ంద్రం ప్రధాన ద్వారం వద్దే డ్రైనేజీ కాలవల పొంగిపొర్లుతున్నా, రోడ్డపై చెత్తాచెదారం కుప్పలగా పేరుకుపోయి ఉన్నా జీహెచ్ఎంసీ పారిశుద్ధ్య విభాగం కన్నెత్తి చూడక పోవడం గమనార్హం. పరీక్ష రాయడానికి వచ్చే విద్యార్థుల ఆ మురుగునీటిలోనే నడుచుకుంటూ వెళ్తూ తీవ్ర ఇబ్బందుల పడ్డారు. నగరవ్యాప్తంగా ప్రత్యేక స్వచ్ఛ కార్యక్రమాల నిర్వహిస్తున్నామని చెబుతున్నా, ఈ పరీక్షా ంద్రం వద్ద కనీస పారిశుద్ధ్య పనుల చేపట్టలేదు. ఎక్కడి చెత్త అక్కడే ఉండటంతో పరిసరాల దుర్వాసనతో నిండిపోయాయి. ఇది పరీక్ష రాసే విద్యార్థుల ఏకాగ్రతను దెబ్బతీస్తోంది. పరీక్షల సమయంలో ప్రత్యేక శ్రద్ధ వహించాల్సిన సర్కిల్ అధికారుల మరియు క్షేత్రస్థాయి సిబ్బంది పూర్తిగా నిర్లక్ష్యం వహించారు. జీహెచ్ఎంసీకి పన్నుల కడుతున్నా, కనీసం మా పిల్లల పరీక్షల రాసే ంద్రాల వద్ద డా శుభ్రత పాటించకపోవడం దారుణం అని విద్యార్థుల తల్లిదండ్రుల తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం వల్ల విద్యార్థుల అనారోగ్యం బారిన పడే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఉన్నతాధికారుల స్పందించి, విజ్ఞాన్ కాలేజీ పరిసరాల్లో డ్రైనేజీ సమస్యను పరిష్కరించి, చెత్తను తొలగించాలని, విద్యార్థులకు ఇబ్బంది కలగకుండా చూడాలని డిమాండ్ చేస్తున్నారు.

## పరీక్షల జీవితానికి మైలురాయి

• భయం వీడి రాయండి: ఆడి మహేందర్

మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య):



నేటి నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులందరికీ ఆడి మహేందర్ కుమార్ స్వామి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శుభాకాంక్షల తెలిపారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు పల సూచనల చేశారు.పరీక్షల అనగానే విద్యార్థుల భయాందోళనకు గురికావద్దని, ప్రశాంతమైన మనస్సుతో పరీక్ష హాల్‌లోకి వెళ్లాలని ఆయన కోరారు. ఇంటర్మీడియట్ అనేది విద్యార్థుల జీవితంలో ఒక మైలురాయి వంటిదని, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి ఈ పరీక్షల పునాది వంటివని పేర్కొన్నారు. ఏడాది పొడవునా చదివిన పాఠాలను గుర్తుకు తెచ్చుకుంటూ ఆత్మవిశ్వాసంతో సమాధానాల రాయాలని, అప్పుడే మంచి మార్కుల సాధించడం సాధ్యమవుతుందని విద్యార్థులకు దిశానిర్దేశం చేశారు. విద్యార్థులందరూ ఉత్తమ ఫలితాల సాధించి, తమ తల్లిదండ్రుల కలలను, తమ జీవిత లక్ష్యాలను నెరవేర్చుకోవాలని ఆకాంక్షించారు. పరీక్షా ంద్రాలకు వెళ్లే విద్యార్థుల తప్పనిసరిగా హాల్ టిట్లను వెంట ఉంచుకోవాలని, నిబంధనల ప్రకారం నిర్ణీత సమయానికంటే ముందే సెంటర్లకు చేరుకోవాలని ఆయన సూచించారు. విద్యార్థులందరూ విజయవంతంగా పరీక్షల పూర్తి చేయాలని కోరుతూ ఆయన మరోసారి 'ఆల్ ది బెస్ట్' తెలియజేశారు.



# క్రీడలకు తెలంగాణ మోడల్‌గా నిలువాలి

• మంత్రి వాకిటి శ్రీహరి పిలుపు

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-ఫిబ్రవరి 25:

యువజన సర్వీసులు, క్రీడల శాఖలకు సంబంధించి బడ్జెట్ కేటాయింపులపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఉన్నతాధికారులు, సంబంధిత అధికారులతో రాష్ట్ర పశుసంవర్ధక, పాడి పారిశ్రామికాభివృద్ధి, మత్స్య, యువజన సర్వీసులు & క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి సమీక్ష నిర్వహించారు. సీఎం రేవంత్ రెడ్డి స్వయంగా రాష్ట్రంలో క్రీడల అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నందున్న, తెలంగాణను క్రీడారంగాన్ని అగ్రగామి నిలిపేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అధికారులకు మంత్రి సూచించారు. పాఠశాల విద్య నుంచి యూనివర్శిటీ విద్యాలయాల వరకు అన్ని వసతులతో క్రీడా స్టేడియాలు, మౌలిక సదుపాయాల ఏర్పాటు ప్రత్యేక చొరవ చూపాలని అన్నారు. క్రమశిక్షణతోనే క్రీడాకారులు ఉన్నతస్థాయికి చేరుతారని, క్రీడలతోపాటు విద్యార్థి, యువజనులకు క్రమశిక్షణ కూడా అలవరుచుకునేలా శిక్షణ ఇవ్వాలని మంత్రి వివరించారు. స్పోర్ట్స్ స్కూల్స్ అభివృద్ధి, హాకీంపేట, వనపర్తి, వరంగల్ వంటి ప్రాంతాల్లో స్కూళ్ల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. తెలంగాణలోని ప్రతి గ్రామం నుంచి క్రీడాకారులను తయారు చేసేలా ప్రభుత్వం ముందుకుపోతుందని, అందుకోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించి పనిచేయాల్సిన బాధ్యత మనపై ఉందని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. స్పోర్ట్స్ స్కూళ్లలో డ్రాపవుట్స్ కాకుండా ఏదో ఒక క్రీడలో ప్రతిభచాటి ఉన్నతస్థాయి ఎదిగేలా విద్యార్థులను తయారు చేయాలని మంత్రి వాకిటి శ్రీహరి వివరించారు. అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్టేడియాల ఏర్పాటు, ఆటల అభివృద్ధి కోసం ఎమ్మెల్యేలు ఆసక్తి చూపుతున్నారని, వారి అభిప్రాయాలను కూడా తీసుకొని ఆయా నియోజకవర్గాల్లో కావాల్సిన పనులను పరిగణనలోకి తీసుకొని బడ్జెట్ కేటాయింపులు ఉండాలని అధికారులకు సూచించారు. క్రీడా పాలసీ ద్వారా ఏం చేయబోతున్నాం?, కోచ్లకు వేతనాలు ఏ స్థాయిలో ఇస్తున్నాం? క్రీడాకారులకు ఆర్థిక సహాయం ఎంత ఇస్తున్నాం? మౌలిక సదుపాయాల విషయంలో ఎన్ని నిధులు కేటాయిస్తున్నాం? వంటి అంశాలు బడ్జెట్లో సమగ్రంగా ఉండాలని మంత్రి వాకిటి శ్రీహరి స్పష్టం చేశారు. గతంలో కంటే మెరుగ్గా 2026-2027 బడ్జెట్ ఉండాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో క్రీడలకు సంబంధించిన ప్రతిపాదనలను మంత్రికి స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనిబాలాదేవి వివరించారు. క్రీడలపై విద్యార్థుల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అధికారులకు చెప్పారు. తెలంగాణలో ఆటలు అద్భుతంగా ఉండాలని, అందుకు అనుగుణంగా బడ్జెట్ రూపకల్పన ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్కు మంత్రి వాకిటి శ్రీహరి వివరించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ ఎండీ సోనిబాలాదేవి, డైరెక్టర్ బాషా, స్పోర్ట్స్ విభాగం అడ్మినిస్ట్రేటర్ అనిత, అకౌంటెంట్ సుజాత, డిప్యూటీ డైరెక్టర్లు రవీందర్, రవితేజ, ఈఈ శ్రీనివాసరావు, సెట్విన్ ఎండీ ఎం ఉపేందర్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్ టి ఓంప్రకాశ్, అకౌంట్ ఆఫీసర్ జి శ్రీనివాస్, తెలంగాణ రాష్ట్ర స్టేప్ మేనేజర్ జే నాగేందర్ లు పాల్గొన్నారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ ఫిబ్రవరి 25(వార్త వేదిక సూర్య):

దేవరకొండ నియోజకవర్గంలో జరిగిన పల వివాహ వేడుకలలో నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుల, దేవరకొండ మాజీ శాసనసభ్యుల రమావత్ రవీంద్ర కుమార్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల,గ్రామల పెద్దల తదితరుల పాల్గొన్నారు.

## పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

సిద్దిపేట, ఫిబ్రవరి 25(వార్త వేదిక సూర్య):

జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణ ను జిల్లా కలెక్టర్ కె.హైమావతి క్షేత్రస్థాయిలో పరిశీలించారు ఇంటర్మీడియట్ -2026 బోర్డు మార్గదర్శకాల ప్రకారం అత్యంత పారదర్శకంగా విద్యార్థులు ప్రశాంత వాతావరణం లో పరీక్ష రాసేలా విధులు నిర్వహించాలని చీఫ్ సూపరిండెంట్ ను ఆదేశించారు. ఎక్కడ ఎలాంటి మాస్ కాపీయింగ్ జరగకుండా చూసుకోవాలి. పరీక్ష కేంద్రంలోకి ఫోన్ అనుమతి లేదని పూర్తి చెక్ చేశాకే లోపలికి అనుతించాలని, సెంటర్ చుట్టు 144 సెక్షన్ అమలుతో పాటు గట్టి బందోబస్తు నిర్వహించాలని పోలిస్ అధికారులను ఆదేశించారు.

## మహిళల ఫిర్యాదులపై వెంటనే స్పందించాలి

స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

కరీంనగర్, ఫిబ్రవరి 25(వార్త వేదిక సూర్య):

మహిళల నుంచి వచ్చే ఫిర్యాదులపై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే ఆదేశించారు. లైంగిక వేధింపుల నిర్మూలన చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మహిళా సాధికారిత కేంద్రం ద్వారా పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిర్మూలన చట్టం 2013 పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో లోకల్ కమిటీ మెంబర్ రాజా రెడ్డి ఈ చట్టంపై అవగాహన కల్పించారు. పని ప్రదేశాల్లో మహిళల రక్షణ కోసం ఈ చట్టం ఎంత ముఖ్యమో వివరించారు. లైంగిక వేధింపుల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు పద్ధతులపై అవగాహన కల్పించారు. ఫిర్యాదులకు సంబంధించిన అంశంపై వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే హాజరై మాట్లాడారు. జిల్లాలో మండల స్థాయిలో ఎంపీడీవోలు నోడల్ అధికారులుగా, మున్సిపల్ పరిధిలో మున్సిపల్ కమిషనర్లు నోడల్ అధికారులుగా వ్యవహరించాలని తెలిపారు. ఇంటర్నల్ కంప్లైంట్ కమిటీలు ఐసీసీ ఏర్పాటు చేసి, మహిళల ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు స్పందిస్తూ పరిష్కరించాలని పేర్కొన్నారు. నోడల్ అధికారులు చట్టం గురించి సందేహాలను అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశాల్లో మహిళలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా ప్రశాంతమైన వాతావరణం కల్పించాల్సిన అవసరం అధికారులపై ఉందని అదనపు కలెక్టర్ పేర్కొన్నారు. ఇందుకు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి ఎం. సరస్వతి, మున్సిపల్ కమిషనర్లు, సిడిపిఓలు,అధికారులు పాల్గొన్నారు.

## దేశానికి సేవ చేసే ఉద్యోగాలు పొందడం గర్వించదగ్గ విషయం: పస్పిల్ మున్నా

ఆత్మకూరు: చదువుతో పాటు క్రీడల్లో రాణిస్తే ప్రతి ఒక్కరూ ఉన్నత స్థాయికి చేరుకుంటారని ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా తెలిపారు. ఆత్మకూర్ పట్టణానికి చెందిన అబ్దుల్ రషీద్ అనే విద్యార్థి ఆత్మకూర్ స్టేడియం లో ఉపేంద్ర అనే శిక్షకుడి దగ్గర ట్రైనింగ్ తీసుకొని BSF బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ లో ఉద్యోగం సాధించిన సందర్భంగా అతడిని స్థానిక ఆత్మకూర్ DSP రామంజి నాయక్, పట్టణ సీఐ మహేశ్వర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా పస్పిల్ మున్నా మాట్లాడుతూ భారతదేశం తరపున ఆర్మీ లో బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ లో ఉద్యోగాలు పొంది దేశానికి సేవ చెయ్యడం గర్వించదగ్గ విషయమన్నారు. ఆత్మకూర్ పట్టణం క్రీడలకు పుట్టినిల్లు అని తెలిపారు. ఆత్మకూర్ స్టేడియం లో ప్రతిఒక్కరికి క్రీడల పరంగా స్థానిక ఎమ్మెల్యే.శ్రీ.బుడ్డా రాజశేఖర్ రెడ్డి గారు అన్ని విధాలుగా సహకరిస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ మున్నా,ఆత్మకూర్ స్పోర్ట్స్ క్లబ్ కోశాధికారి పఠాన్.నాగూర్ ఖాన్, స్టేడియం బాక్సింగ్ కోచ్ ఉపేంద్ర మరియు జాతీయ బాల్ బ్యాట్మింటన్ క్రీడాకారులు కరిముల్లా పాల్గొన్నారు

## పదవ తరగతి పరీక్షలకు ఏర్పాట్లు చేయాలి

సిద్దిపేట, ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య):

పదవ తరగతి పరీక్షలకు వివిధ శాఖల సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ కె.హైమావతి అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షలు మార్చి 14 నుండి ఏప్రిల్ 16 వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని అందుకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లను పరీక్ష కేంద్రాలలో ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో 82 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేయనున్నామని 15358 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పరీక్ష కేంద్రాల్లో ఫర్నిచర్, త్రాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్ సౌకర్యాలను కల్పించాలని, అవసరమైన మెడిసిన్స్ లో ఏఎన్ఎం ను ప్రతి పరీక్ష కేంద్రం వద్ద అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రశ్నాపత్రాల స్టోరేజ్ కేంద్రాల వద్ద మరియు పరీక్ష కేంద్రాల వద్ద గట్టి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, సమయానికి చేరుకునేలా ఆర్టీసీ బస్సులను నడపాలని, పరీక్ష నిర్వహణ సిబ్బందిని నియమించాలని సంబంధిత శాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు డిసిపి కుశాల్కర్, డీఈఓ శ్రీనివాస్ రెడ్డి, డిఆర్ఓ నాగరాజమ్మ తదితరులు పాల్గొన్నారు.





## పారదర్శకంగా పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

• జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
• ఇంటర్ పరీక్షా కేంద్రాలు తనిఖీ

కరీంనగర్, ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య):

జిలాలో ఇంటర్మీడియట్ పరీక్షలను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు బుధవారం ప్రారంభమైన నేపథ్యంలో పలు పరీక్ష కేంద్రాలను జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి తనిఖీ చేశారు. జిలా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆర్ట్స్& కామర్స్, ముకరంపురాలోని నారాయణ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇంటర్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాల్లో ఏర్పాటు చేసిన సౌకర్యాలను, సీసీ కెమెరా వ్యవస్థను పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, హాల్ టికెట్ల తనిఖీ, బందోబస్తు ఏర్పాట్లు తదితర విషయాలపై ఆరా తీశారు. ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు పరీక్షలు రాసేలా చూడాలని అన్నారు. మాల్ ప్రాక్టీస్ కి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జవాబు పత్రాల రవాణాకు పటిష్ట భద్రతా చర్యలు తీసుకోవాలని తెలిపారు. పరీక్షలు పూర్తయ్యేంతవరకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేస్తూ విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులూ తలెత్తకుండా చూడాలని అన్నారు. ఒకేషనల్ కోర్సులు కలుపుకొని జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం విద్యార్థులు 15,389 మంది పరీక్షలు రాయాల్సి ఉండగా మొదటిరోజు 400 మంది గైర్హాజరయ్యారు. 14,989 మంది పరీక్షలు రాశారు. మాల్ ప్రాక్టీస్ వంటి ఘటనలు ఏమీ చోటు చేసుకోలేదు.

## శంషాబాద్ పిహెచ్‌సిని 30 పడకల ఆసుపత్రిగా మార్చాలి

• మంత్రి దామోదర రాజనర్సింహకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ విన్నపం

మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య):

శంషాబాద్ ప్రాంత ప్రజల వైద్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని, అక్కడ ఉన్న ప్రాథమిక ఆరోగ్య ంద్రాన్ని (పీహెచ్) 30 పడకల ఆసుపత్రిగా అప్‌గ్రేడ్ చేయాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం సచివాలయంలో రాష్ట్ర ఆరోగ్య, వైద్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ని ఆయన మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. అంతర్జాతీయ విమానాశ్రయం కారణంగా శంషాబాద్ పరిసరాల్లో జనాభా విపరీతంగా పెరిగిందని, దానికి తగ్గట్టుగా వైద్య సదుపాయాల లేవని ఎమ్మెల్యే వివరించారు. ప్రస్తుతం ఉన్న పీహెచ్ లో పరిమిత సౌకర్యాల మాత్రమే ఉండటంతో, అత్యవసర పరిస్థితుల్లో స్థానిక ప్రజల నగరంలోని ఆసుపత్రులకు వెళ్లాల్సి వస్తోందని, దీనివల్ల సమయం వృథా అవడమే కాకుండా ప్రాణాపాయం డా సంభవిస్తోందని పేర్కొన్నారు. నిరుపేద ప్రజలకు నాణ్యమైన వైద్యం స్థానికంగానే అందించేలా ఆసుపత్రి స్థాయిని పెంచాలని ఆయన కోరారు. ఎమ్మెల్యే విజ్ఞప్తిపై మంత్రి దామోదర రాజనర్సింహ సానులంగా స్పందించారు. ఈ ప్రతిపాదనను పరిశీలించి, నిబంధనల ప్రకారం నిధుల మంజూరు చేస్తామని, త్వరలోనే ఆసుపత్రి అప్‌గ్రేడేషన్‌కు చర్యల తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## తిన్న ఇంటి వాసాలే లెక్క పెట్టింది

హైదరాబాద్, ఫిబ్రవరి 25 (వార్త వేదిక సూర్య):

హబ్సిగూడలోని రిటైర్డ్ సైంటిస్ట్ ఇంట్లో అన్నం పెట్టిన ఇంటికే కన్నం వేసిన సంఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఓయూ ఏసిపి జగన్ తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూలు జిల్లా అచ్చంపేట మండలానికి చెందిన అల్లం తేజస్విని హబ్సిగూడ లోని గ్రీనిల్స్ కాలనీలో రిటైర్డ్ సైంటిస్ట్ డాక్టర్ పి ఎల్ కె ఎం రావు ఇంట్లో పని మనిషిగా విధుల్లో చేరింది. అయితే ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న అల్లం తేజస్విని ఇంట్లో ఉన్న బంగారాన్ని దొంగిలించి ఆర్థిక ఇబ్బందుల్లో నుంచి గట్టెక్కాలని నిశ్చయించుకుంది. ఈ నెల 23న ఇలు శుభ్రం చేస్తున్న సమయంలో ఇంటి యజమాని కళ్ళు కప్పి సుమారు 9 తులాల బంగారు ఆభరణాలు దొంగిలించింది. అనుమానం వచ్చిన ఇంటి యాజమాని బీరువాను తీసి చూడగా బంగారు ఆభరణాలు కనిపించలేదు. దీంతో కంగారుపడ్డ ఇంటి యాజమాని ఓయూ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దాంతో కేసు నమోదు చేసిన పోలీసులు కేవలం 36 గంటల్లో చాక చక్యంగా నిందితురాలని అరెస్టు చేసి, ఆమె దగ్గర్నుంచి 9 తులాల బంగారు ఆభరణాలతో పాటు, పదివేల రూపాయల నగదును స్వాధీనం చేసుకుని రిమాండ్ కు తరలించారు.

## పసిపాప మృతికి కారుకులను కఠినంగా శిక్షించాలి

హైదరాబాద్: నాగర్ కర్నూల్‌లో పసిపాప మృతికి కారుకులైన వారిని కఠినంగా శిక్షించాలని బీసీ విద్యార్థి సంఘాలు డిమాండ్ చేశాయి. 42శాతం బిసి రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర సమన్వయకర్త వేణు ఆధ్వర్యంలో ఉస్మానియా ఆర్ట్స్ కాలేజ్ వద్ద అగ్రవర్ణ పెత్తందారులకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థి నేతలు నినాదాలు చేశారు. అనంతరం విద్యార్థి నాయకులు మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత బీసీ ఎస్సీ ఎస్టీలపై దాడులు జరుగుతున్నాయని ఆరోపించారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**